# నేటి తరం

తెలుగు దినపత్రిక

అన్ని వాస్తవాలే






శనివారం జనవరి 24, 2026 | సంపుటి :03 సంచిక : 186 | Hyderabad,,karimnagar,khammam,Nalgonda,Nizamabad, Warangal,Mahabubnagar,Rangareddy,Medak,Adilabad | సంపాదకులు : బొమ్మ అమరేందర్ | పేజీలు : 08 వెల –6–

Follow : www.netitharam.com





# దోబూచులాట...

# రాజకీయవేట!?

## ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పిన మాటలు నమ్మారు.

## కాంగ్రెస్‌ను ఎన్నికల్లో ప్రజలు గెలిపించారు.

- సంక్షోభం వచ్చినప్పుడల్లా తెరమీదకు తెస్తున్నారు.
- ఎన్నికలొచ్చినప్పుడే హడావుడి చేస్తున్నారు.
- పార్లమెంటు ఎన్నికల సమయంలో మొదట చేశారు.
- ఎమ్మెల్సీ ఎన్నికల సమయాల్లో ఇదే వాడుకున్నారు
- పంచాయితీ ఎన్నికల ముందు మళ్లీ నోటీసులిచ్చారు.
- మున్సిపల్ ఎన్నికల ముందుద మళ్లీ ముందేసుకున్నారు.
- మూడు కేసులను జీడిపాకం చేస్తున్నారు..సాగదీస్తున్నారు.
- నిజంగానే కాళేశ్వరంలో అవినీతి జరిగిందా?
- కట్టిన మూడేళ్లకే కూలిందా? కుంగిందా?
- కట్టుడయ్యింది...కూలుడయ్యిందంటారు
- లక్షకోట్లు కల్వకుంట్ల పాలైందంటారు
- కేసులు పెట్టింది లేదు..కథ నడిచింది లేదు.
- పార్ములా కేసులంటారు.. అది అడుగు ముందుకు పడింది లేదు.
- టెలిఫోన్ ట్యాపింగ్ అంటారు... రెండేళ్లుగా సాగదీస్తూనే వున్నారు.
- పుణ్యకాలమంతా గడిపేస్తారా ఆఖరుకు కాంగ్రెస్ పరువు తీసుకుంటారా

**చట్టం** తన పని తాను చేసుకుపోతుందనే మాట చెబుతారు. ఆ చట్టం అంతా చూసుకుంటుందంటారు. కాని రాజకీయపరమైన కేసుల్లో మాత్రం ముందుకు కదలరు ప్రజలు మాకు అవకాశమిచ్చారు. తనను బిఆర్ఎస్ పాలకులు ఇబ్బందులు పెట్టారు. కాని తాము అలాంటి ఇబ్బందులు పెట్టమంటారు కాని కేసులు నమోదు చేస్తుంటారు. రాజకీయం సాగిస్తుంటారు. నిజం చెప్పాలంటే కేసిఆర్ హాయంలో ప్రస్తుతం సిఎం. రేవంత్ రెడ్డిని ఎన్నికల సమయంలో అర్ధరాత్రి పోలీసుల చేత అరెస్టులు చేసినప్పుడు ప్రజల కూడా అయ్యో అనుకున్నారు. అందుకే రేవంత్ రెడ్డి మీద తెలంగాణ ప్రజలు సానుభూతిని పెంచుకున్నారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని మల్కాజిగిరి నుంచి ప్రజలు లోక్‌సభకు పంపించారు. 2018 ముందస్తు ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని కొడంగల్‌లో ఓడించినప్పుడు జనం కూడా ప్రశ్నించే గొంతును ప్రజలు చేజేతులా చెడగొట్టుకున్నారు. రేవంత్ రెడ్డిని ఓడించి తప్పు చేశారని అందరూ అనుకున్నారు. దాని ప్రభావమే పార్లమెంటు ఎన్నికల్లో రేవంత్ గెలుపుకు దారి తీసింది. ఇ ంత వరకు బాగానే ఆ తర్వాత రేవంత్‌రెడ్డి చూపిన దూకుడును ప్రజలు స్వాగతించారు. ఆయనను ఎక్కడికెళ్తే అక్కడ ఆదరించారు. జైలుకు వెళ్లిన ప్రతి సందర్భంలోనూ ఆయనకు అండగా వున్నారు. జైలునుంచి విడుదలైనప్పుడు జనం తండోపతండాలుగా హాజరై రేవంత్‌రెడ్డికి సంఘీభావం తెలిపారు. తీరా ఎన్నికల మందు రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించారు. ఓ వైపు కాంగ్రెస్ మీద నమ్మకం. మరో వైపు రేవంత్ రెడ్డి మీద వున్న విశ్వాసం రెండూ కలిసి కాంగ్రెస్ గెలిచింది. అదికారంలోకి వచ్చింది. ఇంత వరకు బాగానే వుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణను సర్వనాశనం చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని సిఎం. రేవంత్ రెడ్డి ప్రకటించారు. జనమంతా జేజేలు కొట్టారు. ఎందుకంటే తెలంగాణ ప్రజలు దేనినైనా సహిస్తారు గాని, మోసాన్ని సహించరు. అందుకే కాళేశ్వరం పేరుతో కల్వకుంట్ల కుటుంబం బాగు పడింది. ప్రజాధనం వృదా అయ్యిందన్న కాంగ్రెస్ మాటలు జనం నమ్మింది. బిఆర్ఎస్ నేతలు తిన్న ప్రతి పైసా కక్కిస్తానని రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు బలంగా జనంలోకి వెళ్లాయి. ఇక రేవంత్ రెడ్డి సిఎం. అయిన నాటి నుంచి ఎదురుచూస్తున్నారు. ఖజానా ఖాళీ చేసిన వారి భరతం పడతారని అనుకుంటున్నారు. నిజంగానే తొలి రోజుల్లో అడుగులు వేశారు. కాళేశ్వరం అవకతవకలపై రిటైర్డు జడ్జి ఘోష్ కమీషన్ వేశారు. ఏం తేలింది? కాంగ్రెస్ ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరలేదు. ఆ కమీషన్ ఏం చెప్పిందో ఎవరికీ అర్ధం కానంత పనైంది. కొండను తవ్వి ఎలుకను పట్టినట్టైంది. ఒక రకంగా చెప్పాలంటే నవ్వుల పాలు కావాల్సి వచ్చింది. అయినా ఇంకా కాళేశ్వరం మీద పదే పదే చెబుతూనే వున్నారు. ఇక జనం నమ్మడం మర్చిపోయారు. వినడంకూడా వదిలేశారు. ఎందుకంటే అది ముందుకు వెళ్లేది కాదు. నిజం తేలేది లేదన్న అభిప్రాయానికి ప్రజలు కూడా వచ్చారు. దాంతో బిఆర్ఎస్ రివర్స్ అటాక్ మొదలు పెట్టింది. కాళేశ్వరాన్ని కూల్చేశారంటూ బిఆర్ఎస్ రివర్స్ వాదనకు దిగుతోంది. దాంతో తుమ్మిడి హెట్టి తెరమీదకు తెచ్చారు. దానికి అడుగులు పడలేదు. పాలమూరు..రంగారెడ్డి అంటూ కొంత హడావుడి చేశారు. కాళేశ్వరం ముచ్చట మర్చిపోయి, దక్షిణ తెలంగాణకు బిఆర్ఎస్ తీరని అన్యాయం చేసిందన్నారు. అదో నాలుగు రోజులు హడావుడి చేశారు. ఇలా సరిగ్గా ఎన్నికల సమయంలోనే గత బిఆర్ఎస్ పనులపై వార్తలు తెరమీదకు వస్తాయి. పార్లమెంటు ఎన్నికల సమయంలో కాళేశ్వరం గురించి చర్చోపచర్చలు. తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికలు. ఆ సమయంలో కేసిఆర్‌ను ఏకంగా కాలేశ్వరం మీద ఘోష్ కమీషన్ విచారణకు పిలిచింది. తర్వాత అది అక్కడితో ఆగిపోయింది. తర్వాత వచ్చిన పంచాయతీ ఎన్నికల సమయంలో పాలమూరు..రంగారెడ్డిని తెరమీదకు తెచ్చారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసును ముందటేసుకున్నారు. దానిపై మరోసిట్ వేశారు. ఇటీవలే సుప్రింకోర్టులో హరీష్‌రావుకు ఊరట అంటూ వార్తలు వచ్చాయి. హరీష్‌రావును వేదించొద్దని ఆదేశాలు జారీ చేసినట్లు ప్రచారం చేసుకున్నారు. కాని హరీష్‌రావుపై వచ్చిన తీర్పుకు దీనికి సంబందం లేదని, అదంతా అబద్దమని సిట్ అదికారి సజ్జనార్ వివరణ కూడా ఇచ్చారు. బొగ్గు గనుల విషయం తెరమీదకు వచ్చి, వారం రోజులు నలుగుతున్న తరుణంలో ఒక్కసారిగా హరీష్‌రావు కు సిట్ నోటీసులు పంపింది. మరో రెండు రోజుల వ్యవధిలో కేటిఆర్‌కు కూడా నోటీసులొచ్చాయి. తర్వాత కేసిఆర్‌కు కూడా నోటీసులు వెళ్లొచ్చుంటున్నారు. ఇప్పటికే రెండేళ్ల కాలం కరిగిపోయింది. పుణ్యకాలమంతా ఇలాగే సాగుతుందా? దీనికి ఫుల్ స్టాప్ లేదా? అనే ప్రశ్నలు సర్వత్రా వినిపిస్తున్నాయి.




నేటి తరం చీఫ్ ఎడిటర్
బొమ్మ అమరేందర్
9676788706

## ఉష్ణోగ్రతలు

| | కనిష్ఠ | గరిష్ఠ |
|---|---|---|
| Hyderabad | ~24 °C | ~28°C |
| Warangal | ~25 °C | ~28 °C |
| Karimnagar | ~22 °C | ~26 °C |
| Rangareddy | ~24 °C | ~28 °C |
| Khammam | ~26 °C | ~28 °C |
| Mahabubnagar | ~24 °C | ~26 °C |
| Nalgonda | ~24 °C | ~26 °C |
| Nizamabad | ~26 °C | ~28 °C |

## కోడిగుడ్ల ధరలు

హెూల్‌సేల్ నెక్ / రిటైల్-

**Hyderabad**

Per piece: ₹ 5.35
Per 100 pieces: ₹ 535
Per dozen: ₹ 64.2

**warangal**

Per piece: ₹ 5.37
Per 100 pieces: ₹ 537
Per dozen: ₹ 64.44

# కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ..




## స్వయంకృషితోనే ఎదగాలి.. గౌరవం పొందాలి: మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్




విశాఖ: ప్రతిఒక్కరూ స్వయంకృషితో ఎదిగి అందరి మన్ననలు అందుకోవాలని మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ పేర్కొన్నారు. విశాఖ జిల్లా కాపులుప్పాడలోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్‌లో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థినులు గీసిన అద్భుతమైన చిత్రాలతో కూడిన ఎగ్జిబిషన్‌ను శైలజా కిరణ్ ప్రారంభించారు. సర్దార్ పటేల్ జీవిత చరిత్రలోని ముఖ్య ఘట్టాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తనను ఉద్దేశించి పాడిన పాటకు శైలజా కిరణ్ ఉద్వేగానికి లోనయ్యారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పక్కా

» జూబ్లీహిల్స్ బై పోల్, సర్పంచ్ ఎన్నికలతో పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్
» ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించండి
» టికెట్ దక్కని వారికి భవిష్యత్తులో అవకాశాలుంటాయని హామీ



సంగారెడ్డి:
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పక్కా అని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి గడ్డం వివేక్వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ బై పోల్, సర్పంచ్ ఎన్నికల తర్వాత పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ వచ్చిందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి, జిన్నారం లో పర్యటించారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడి దల, జిన్నారం, గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు లేవని, తాను చేయించిన సర్వేలో పార్టీ తప్పక విజయం సాధిస్తుందని తేలిందన్నారు. అభ్యర్థుల ఎంపిక సక్రమంగా జరగాలన్నారు. టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అలాంటి వారికి భవిష్యత్తులో అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. బీఆరస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారని, అందరూ కలిసి పార్టీ అభ్యర్థులను గెలిచింపుకోవాలన్నారు.

కొత్త రేషన్ కార్డుల ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్న మంత్రి.. ఇండ్ల విషయంలో గత ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందని విమర్శించా రు. ప్రజల దగ్గరకు వెళ్ళినప్పుడు 6 గ్యారంటీల గురించి వివరించాలన్నారు. మహిళలకుకు పెట్రోల్ బంకులు శాంక్షన్ చేయిస్తామన్నారు. ఎదుటి పార్టీ విమర్శలకు గట్టి కౌంటరవ్వాలని సూచించారు. పఠాన్ చెరులో పోల్ మేనేజమెంట్ సరిగా లేక ఓడిపోయామన్నారు. కార్మికుల వైపే కాంగ్రెస్ పార్టీ ఉందని చెప్పారు.

# సొంత పార్టీ నేతల ఫోన్లనూ ట్యాప్ చేసిన ఘనత బీఆర్ఎస్ దే

» ట్యాపింగ్ రాజకీయం
» సొంతవారినీ వదలని నిఘా
» బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఫైర్
» ఫోన్ల వెనుక చీకటి కథ



హైదరాబాద్:
తాము కక్ష సాధింపు రాజకీయాలు చేస్తే బీఆర్ఎస్ నేతలు జైల్లో ఉండేవారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. చట్ట ప్రకారమే కేసుల దర్యాప్తు ఉంటుందని తెలిపారు. గతంలో ప్రతిపక్ష నేతలవే కాదు సొంత పార్టీ నేతల ఫోన్లనూ ట్యాప్ చేశారని ఆరోపించారు. హైదరాబాద్ భూములను ప్రైవేట్ వాళ్లకు అక్రమంగా కట్టబెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఫోన్లు మాట్లాడాలంటే భయపడేవాళ్లమని వ్యాఖ్యానించారు. సింగరేణిలో అక్రమాలు ఎప్పుడు జరిగాయో తేటతెల్లం అవుతుందన్నారు.
"నక్సల్స్ వంకతో తన ఫోన్ ట్యాపింగ్? చేశారని అధికారులు చెప్పారు. నటులు, వ్యాపారులు ఏమైనా తీవ్రవాదులా.. ఎందుకు ట్యాప్ చేశారు. కవిత బయటపెట్టిన వాటికి ఆధారాలు ఇవ్వాలని కోరుతున్నా. 547 మంది ఫోన్లను ట్యాప్ చేశారని అధికారులు చెబుతున్నారు" అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.

### బీఆర్ఎస్‌పై దయాకర్ తీవ్ర విమర్శలు


జైలుకు వెళ్లాలని బీఆర్ఎస్ నేతలకు బాగా ఉబలాటంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎద్దేవా చేశారు. "తెలంగాణలో ఎన్నికలంటే డబ్బులు, ప్రలోభాలు ఉండాలనే విధంగా బీఆర్ఎస్ తయారు చేసింది. మీరు చేసిన పాపాలు, తప్పిదాలపై మరో ఐదేళ్లు విచారణ చేసినా సమయం సరిపోదు. డ్రోన్ కేసులో రేవంత్‌రెడ్డిని జైలుకు పంపారు. ప్రొఫెసర్ కొదండరామ్ ఇంటి తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేశారు. మేమెప్పుడూ రాజకీయ క్షక్ష సాధింపునకు పాల్పడలేదు. సిట్ అధికారులు, పోలీసులను కేటీఆర్ బెదిరిస్తున్నారు. అనైతిక రాజకీయాలు చేస్తున్నారు" అని విమర్శించారు.

### కేటీఆర్, హరీశ్‌పై బల్మూరి వెంకట్ ఫిర్యాదు

మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ సందర్భంగా పోలీసు అధికారులను వారిద్దరు బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు బిగ్ షాక్?!

హైదరాబాద్:
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగుల నిబంధనల్లో సంచలన మార్పులు తీసుకొచ్చింది. దీంతో, ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదికి పైగా అనధికార గైర్హాజరు అయితే ఉద్యోగం కోల్పోయే విధంగా రూల్స్ లో పలు సవరణలు చేసింది.
వివరాల మేరకు.. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల నిబంధనల్లోని సివిల్ సర్వీసెస్ రూల్స్ లో రూల్ 9, రూల్ 25కి సవరణలు చేసింది. ఈ క్రమంలో ఏడాదికి పైగా అనధికార గైర్హాజరు అయితే ఉద్యోగం కోల్పోయే అవకాశం ఉంది. అలాగే, ఐదేళ్లకు మించి నిరంతర గైర్హాజరు అయితే సేవల నుంచి తొలగించే విధంగా సవరణ జరిగింది. ఇక, ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ టూర్ వెళ్లినా చర్యలు తీసుకునే విధంగా మార్పులు చేశారు. అయితే, చర్యలకు ముందు ఉద్యోగికి షోకాజ్ నోటీసు తప్పనిసరి అని నిబంధనల్లో పేర్కొన్నారు.




## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు సిట్ చీఫ్ సజ్జనార్ నోటీసులు

హైదరాబాద్:
ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు సిట్ చీఫ్ సజ్జనార్ నోటీసులు ఇచ్చారు. "నాపై ఏడు కేసులున్నాయని ప్రవీణ్ ఆరోపణలు చేశారు. నాపై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఇవ్వాలి. రెండు రోజుల్లో ఆధారాలు ఇవ్వకుంటే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం" అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.



## కాంగ్రెస్‌పై ఫైర్..

### జీవన్‌రెడ్డికి ఎంపీ అరవింద్ సపోర్ట్

- జీవన్ రెడ్డిపై కాంగ్రెస్ తీరు సరికాదు: అరవింద్
- కాంగ్రెస్ పై ఎంపీ అరవింద్ ఫైర్
- ఫోన్ ట్యాపింగ్ పై సంచలన వ్యాఖ్యలు: అరవింద్
- జీవన్ రెడ్డికి అరవింద్ సపోర్ట్




జగిత్యాల:
జగిత్యాల రాజకీయాలపై బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. జగిత్యాల రాజకీయాల్లో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో అర్థం కావడం లేదని సెటైరికల్ కామెంట్స్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో ఎంపీ అరవింద్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగింది. ఫోన్ ట్యాపింగ్?కు సంబంధించి అనేక రుజువులు ఉన్నాయి. సంబంధిత వారిని అరెస్టు చేస్తారా లేదా అన్నది సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంపై ఆధారపడి ఉంది. రేవంత్ రెడ్డి

## సింగరేణిలో సోలార్ పవర్ కుంభకోణం - మాజీ మంత్రి హరీశ్ రావు

» సింగరేణిలో సోలార్ పవర్ కుంభకోణం: హరీశ్ రావు
» సోలార్ టెండర్లలో భారీ స్కామ్
» ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేశాం: హరీశ్
» డైవర్షన్ పాలిటిక్స్‌కు ప్రజలే సమాధి




హైదరాబాద్:
సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. రెండేళ్లు దాటినా.. ఇంకా లీక్ రాజకీయాలే చేస్తారా అని విమర్శించారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు ప్రజలు చరమగీతం పాడతారని వ్యాఖ్యానించారు.

## ఫోన్లు ట్యాప్ చేయించాల్సిన కర్మ మాకు పట్టలేదు: ఆది శ్రీనివాస్

హైదరాబాద్:
భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీరు చూస్తుంటే చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లుగా ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. తన క్యారెక్టర్‌ను బ్యాడ్ చేస్తున్నారని కేటీఆర్ అంటున్నారని.. కుటుంబ సెంటిమెంట్‌ను పండించడానికి నానా పాట్లు పడుతున్నారని మండిపడ్డారు.




## ఇదో కాలక్షేప కథాచిత్రం

- కాలక్షేప డ్రామానే ఫోన్ ట్యాపింగ్: కేటీఆర్
- లీకుల ప్రభుత్వమే ఇది: కేటీఆర్
- ప్రజల దృష్టి మళ్లించేందుకే సిట్: కేటీఆర్
- వ్యక్తిగత హననం చేస్తున్నారు: కేటీఆర్




హైదరాబాద్:
ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేప కథాచిత్రం నడుపుతున్నారంటూ మాజీ మంత్రి, బీఆర్‌శనివారం జనవరి 24, 2026ఎస్‌శనివారం జనవరి 24, 2026 వర్కింగ్ ప్రెసిడెంట్‌శనివారం జనవరి 24, 2026 కేటీఆర్‌శనివారం జనవరి 24, 2026 మండిపడ్డారు. ఇవాళ సిట్‌శనివారం జనవరి 24, 2026 విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌శనివారం జనవరి 24, 2026లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇది లీకు వీరుల ప్రభుత్వం.. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ డ్రామాలు అంటూ వ్యాఖ్యానించారు.
సింగరేణిలో దొంగలు దొరికారని హరీష్‌శనివారం జనవరి 24, 2026 ఆరోపిస్తే ఇప్పటి వరకు స్పందన లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ఫోన్‌శనివారం జనవరి 24, 2026 ట్యాపింగ్ జరుగుతుందని సిట్‌శనివారం జనవరి 24, 2026 అధికారులను అడిగితే సమాధానం లేదు, మా వ్యక్తిత్వ హననానికి గురిచేసిన వాళ్ల చర్యలు ఏవి అని అడిగాను.

# ఇదో కాలక్షేప కథాచిత్రం

రెండోవపేజీ తరువాయి

వేధింపుల తప్ప.. సిట్‌శనివారం జనవరి 24, 2026 అడిగినదాంట్లో ఏమీ లేదని కేటీఆర్‌శనివారం జనవరి 24, 2026 అన్నారు.

“నాకు మద్దతు పలికిన పార్టీ నాయకత్వానికి– సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు. పోలీసుల సిట్ విచారణకు పూర్తిగా సహకరించాను. నేను సిట్‌శనివారం జనవరి 24, 2026ను ప్రశ్నించాను. మాపై తప్పుడు ప్రచారం, లీకులు ఇస్తున్న వాళ్ళు ఎవరు అని అడిగాను. ట్యాప్ చేసి హీరోయిన్?లను బెదిరించినట్లు కథనాలు నిజామాశనివారం జనవరి 24, 2026 అని అడిగాను. హీరోయిన్‌శనివారం జనవరి 24, 2026పై కథనాలు వాస్తవం కాదని పోలీసులు ఖండించారు.

..మా నాయకుల ఫోన్ ట్యాప్ కావడం లేదా అని నేను అడిగా. మంత్రి ఫోన్ ట్యాప్ అయిందని అంటున్నారు.. నిజమేనా అని అడిగాను. సిట్ అధికారులు ఫోన్ కాల్స్ మాట్లాడటమే సరిపోయింది. బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా ఏ విచారణకైనా.. ఎన్ని సార్లు అయినా వస్తాం. సింగరేణి టెండర్?లలో సీఎం – మంత్రుల మధ్య వాటాల పంచాయతీపై హరీష్‌శనివారం జనవరి 24, 2026రావు బయటపెట్టారు.

..సీఎం అనుచరుడు 3 వందల కోట్ల టెండర్ గురించి గన్ పెడితే, మంత్రి కొడుకు భూ కబ్జాకు పాల్పడితే సిట్‌శనివారం జనవరి 24, 2026 ఎందుకు లేదు?. ఖాకి బుక్ అందరికీ ఒకేలా ఎందుకు లేదుశనివారం జనవరి 24, 2026 సిట్‌శనివారం జనవరి 24, 2026 అడిగిందే అడగడం – తిప్పి తిప్పి అడగడం తప్ప ఏమి లేదు. వ్యక్తిగత హననానికి పాల్పడుతున్నారు.. మాకు కుటుంబాలు ఉన్నాయి మీడియా వాస్తవాలను రాయాలి. నన్ను ఒక్కరినే విచారణ చేశారు. తారక రామారావు, సిట్‌శనివారం జనవరి 24, 2026 అధికారులు తప్ప ఎవరూ లేరు. మళ్లీ విచారణకు పిలుస్తామని సిట్‌శనివారం జనవరి 24, 2026 చెప్పింది... నేను సహకరిస్తానని చెప్పాను” అని కేటీఆర్‌శనివారం జనవరి 24, 2026 పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌పై ఫైర్..

రెండోవపేజీ తరువాయి

ప్యాకేజీకి అమ్ముడుపోతారా లేక నిజాయితీగా పనిచేస్తారా అన్నది కాంగ్రెస్ పార్టీనే తేల్చుకోవాలి అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇదే సమయంలో జగిత్యాల రాజకీయాలపై స్పందిస్తూ..‘జగిత్యాల రాజకీయాల్లో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో అర్థం కావడం లేదు. జీవన్ రెడ్డి నాకు తండ్రితో సమానం. జీవన్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరికాదని నా అభిప్రాయం. ఈ వయసులో ఆయనను హింసించడం మహాపాపం. మానసిక క్షోభకు గురి చేయడం కాంగ్రెస్‌కు మంచిది కాదని హెచ్చరిస్తున్నాను. ఎలక్షన్ టైం కాకపోతే జీవన్ రెడ్డి ఇంటికి వెళ్లి పలకరించేవాడిని అంటూ వ్యాఖ్యానించారు.

## సింగరేణిలో సోలార్ పవర్ కుంభకోణం

రెండోవపేజీ తరువాయి

“సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్‌ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా ఒక మెగావాట్ సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.3కోట్లు అవుతుంది. రాష్ట్రంలో మాత్రం ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తికి రూ.5.04 కోట్లు ఇచ్చారు. అదనంగా సింగరేణి భూములు కూడా ఇచ్చారు. సింగరేణిలో సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.214 కోట్లు అదనంగా చెల్లించారు. సింగరేణిలో మరో సోలార్ పవర్‌ప్లాంట్‌లోనూ స్కామ్ చేశారు. ఇంకో చోట 1 మె.వా సోలార్ ఉత్పత్తికి రూ.7కోట్లు కట్టబెట్టారు. బొగ్గు కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిన తర్వాతే కిషన్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారు. సింగరేణిలో ఎక్స్‌ప్లోజివ్ కుంభకోణం కూడా జరిగింది. టెండర్లు వేసిన వారితో సీఎం బావమరిది హోటళ్లలో భేటీ అవుతున్నారు. బిడ్లను తెరిచే ప్రక్రియ ఐదారుసార్లు ఎందుకు వాయిదా పడుతోంది” అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## ఫోన్లు ట్యాప్ చేయించాల్సిన కర్మ మాకు పట్టలేదు: ఆది శ్రీనివాస్

రెండోవపేజీ తరువాయి

మిగతా వాళ్లకు కుటుంబాలు లేవా అని ప్రశ్నించారు. గతంలో అర్ధరాత్రి ఇంట్లోకి చొరబ?డి రేవంత్ రెడ్డిని ఎత్తుకుపోయారని గుర్తుచేశారు.

“డ్రోన్ కేసులో రేవంత్‌రెడ్డిని 14 రోజుల పాటు జైలు బ్యారెక్‌లో పెట్టి వికృతానందం పొందారు. కనీసం బిడ్డ ఎంగేజ్‌మెంట్‌కు కూడా వెళ్లకుండా కోర్టుల్లో అడ్డుకున్నారు. వాళ్లవి కుటుంబాలు కావా వాళ్లకు కన్నీళ్లు రాలేదా అప్పుడు ఎందుకు మాట్లాడలేదు మీ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మీ సొంత చెల్లి కవిత చెబుతున్నారు. వాటికి సమాధానం చెప్పాలి. మా ఫోన్లు ట్యాప్ అవుతున్నాయ ని నీకు ఏ మంత్రి చెప్పారు ఏ ఎమ్మెల్యే చెప్పారు. ఆధారాలు చూపించు. ఫోన్లు ట్యాప్ చేయించాల్సిన కర్మ మాకు పట్టలేదు. మాది కాంగ్రెస్ కుటుంబం.. కలిసి మెలిసి ఉన్నాం” అని ఆది శ్రీనివాస్ అన్నారు.

# సెంచరీ దాటిన బామ్మ.. ఆమె బలగం ఎంతో తెలుసా..?



ఈ రోజుల్లో 60 ఏళ్ల జీవితం కూడా కష్టంగా మారుతున్న తరుణంలో నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండల కేంద్రానికి చెందిన మారవేణి గంగవ్వ శతాయుష్కురాలిగా నిలిచారు. 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ వసంతంలోకి అడుగుపెట్టిన గంగవ్వకు కుటుంబ సభ్యులు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

మనిషి జీవిత కాలంలో 60 సంవత్సరాలు బ్రతకడమే కష్టంగా మారిన ఈ రోజుల్లో ఓ బామ్మ సెంచరీ జీవిత కాలం పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఆ బామ్మ ఎవరో ఆమె స్వస్థలం ఎక్కడ అనుకుంటున్నారా. కొయ్య బొమ్మల ఖిల్లా నిర్మల్ జిల్లా దస్తురబాద్ గ్రామమే.

నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండల కేంద్రానికి చెందిన మారవేణి గంగవ్వ అనే వృద్ధురాలు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ వసంతంలోకి అడుగుపెట్టడంతో వారి కుటుంబ సభ్యులు అంతా కలిసి ఒకచోట చేరి బామ్మకు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంగవ్వకు మొత్తం తొమ్మిది మంది సంతానరౌ కొడుకులు, కోడళ్ళు, కుమార్తెలు ,మనుమరాండ్లు,మనుమలు అంతా కలిసి మొత్తం 92 మంది ఉంటారు. మహాబలగం లాంటి తమ కుటుంబ సభ్యులు తమ బామ్మ,తల్లి,అత్తమ్మ అయిన గంగవ్వ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో వారంతా కలిసి ఒకచోట చేరి బామ్మకు అంగరంగ వైభవంగా పుట్టిన రోజు వేడుకలు జరిపించారు.

# బాబోయ్ ఇన్ని ఆస్తులా..! జాయింట్ సబ్ రిజిస్ట్రార్ గుట్టు రట్టు చేసిన ఏసీబీ





రంగారెడ్డి జిల్లాలో సస్పెండ్ అయిన జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కందడి మధుసూదన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ దాడులు నిర్వహించింది. కాప్రాలోని నివాసంతో పాటు బంధువులు, సన్నిహితులకి చెందిన ఎనిమిది ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో రూ.7.83 కోట్ల విలువైన మించిన లెక్కచూపని ఆస్తులు వెలుగులోకి వచ్చాయి.

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ శు క్రవారం రంగారెడ్డి జిల్లాలో భారీ దాడులు నిర్వహించింది. సస్పెండ్ అయిన జాయింట్ సబ్?రిజిస్ట్రార్ కందడి మధుసూదన్ రెడ్డి అక్రమంగా సంపాదించిన ఆస్తులపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ దాడుల్లో దాదాపు రూ.7.83 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు వెలుగులోకి వచ్చినట్లు ఏసీబీ తెలిపింది. కాప్రాలోని మధుసూదన్ రెడ్డి నివాసంతో పాటు అతని బంధువులు, సన్నిహితుల పేరిట ఉన్న మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కాప్రా, ఈసీఐఎల్ పరిధిలోని భవానీనగర్ కాలనీలో ఉన్న జీం2 ట్రిప్లెక్స్ ఇల్లు, ఇబ్రహీంపట్నం మండలం చింతపల్లి గూడ గ్రామంలో ఓపెన్ ప్లాట్, పారిగి మండలం నస్కల్ గ్రామంలో 27 ఎకరాల వ్యవసాయ భూమి బయటపడింది.

అలాగే ఇబ్రహీంపట్నం మండలం మంగళపల్లి గ్రామంలో ఒక ఎకరం కమర్షియల్ ల్యాండ్, పరిగి మండలం నస్కల్ గ్రామంలో రూ.1.24 కోట్ల విలువ కలిగిన స్విమ్మింగ్ పూల్‌తో కూడిన ఫామ్‌హౌస్ ఉన్నట్లు గుర్తించారు. వీటితో పాటు సుమారు రూ.9 లక్షల నగదు, 1.2 కిలోల బంగారు ఆభరణాలు, ఇన్నోవా ఫార్చునర్, వోల్వో ఞజ60 దీ5, వోక్స్వాగన్ టైగన్ +ు ప్లస్ కార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఇంతేకాకుండా ౘా=ఖ స్పిరిట్స్ అనే మద్యం వ్యాపారంలో రూ.80 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు, భార్యా పిల్లల పేర్లతో రెండు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసినట్లు ఏసీబీ వెల్లడించింది. డాక్యుమెంట్స్ విలువతో పోలిస్తే మార్కెట్ విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మధుసూదన్ రెడ్డిపై అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇంకా ఇతర ఆస్తులపై కూడా విచారణ కొనసాగుతోందని ఏసీబీ స్పష్టం చేసింది.

ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు అడిగితే ప్రజలు భయపడకుండా ఫిర్యాదు చేయాలని ఏసీబీ కోరింది. ఇందుకు టోల్‌ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్ 9440446106, తెలంగాణ ఏసీబీ ఫేస్‌బుక్ పేజీ లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించింది.

# నిరుద్యోగులకు అలర్ట్..

## 28,740 తపాలా ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చేస్తుంది




తపాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ పోస్టల్ సర్కిళ్లలో 2026 సంవత్సరానికి గానూ మొత్తం 28,740 గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్?) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ మేరకు ఇండియా పోస్టు ఏర్పాట్లు చేస్తుంది. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. అందిన సమాచారం..

కేంద్ర తపాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ పోస్టల్ సర్కిళ్లలో 2026 సంవత్సరానికి గానూ మొత్తం 28,740 గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్?) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ మేరకు ఇండియా పోస్టు ఏర్పాట్లు చేస్తుంది. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. అందిన సమాచారం మేరకు జనవరి నెల ఆఖరి తేదీలోపు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ పోస్టులకు పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మాత్రమే అభ్యర్థులను ఎంపిక చేస్తారు. కాబట్టి పదో తరగతి పాసైన వారు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే సంబంధిత జిల్లా, మండలాల్లో ఉద్యోగాలు కేటాయిస్తారు. ఈ నోటిఫికేషన్ కింద బ్రాంచ్‌పోస్టు మాస్టర్ (బీపీఎం), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ (ఏబీపీఎం), డాక్ సేవక్ పోస్టులను భర్తీ చేయనుంది. ఇతర వివరాలకు ఇండియా పోస్టు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

### అంబేద్కర్ వర్సిటీ పాత విద్యార్థులకు రీ అడ్మిషన్ షురూ.. పూర్తి వివరాలివే

తెలంగాణలోని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పాత విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు కోర్సు పూర్తి చేసుకోవడానికి ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నామని విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా వై వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. 1986 నుంచి 2013 వరకు విద్యాసంవత్సరాల్లో అడ్మిషన్లు పొందిన బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ విద్యార్థులు స్పెషల్ రీఅడ్మిషన్ పొందడానికి ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ విద్యార్థి సేవల విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ఇతర వివరాలకు కాల్ సెంటర్ 18005990101 లేదా హెల్ప్ డెస్క్ 040–23680222 నంబర్లను ఫోన్ ద్వారా సంప్రదించాలని పేర్కొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదంగా కనిపించిన యువతి.. ఆపి చెక్ చేయగా



తెలంగాణలో మరోసారి భారీ మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు రాష్ట్ర ఈగల్ టీం అధికారులు. తెలంగాణను డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పనిచేస్తున్న అధికారులు అక్రమంగా వీటిని తరలిస్తున్న వారిపై ఉక్కుపాదం మొపుతున్నారు. ఇందులో భాగంగానే ట్రైన్‌లో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ యుతని అదుపులోకి తీసుకున్నారు. ఆమెనుంచి ఏకంగా సుమారు రూ.8 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

తెలంగాణ ఈగల్ టీం అధికారులు గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో గురువారం హైదరాబాద్‌లో గంజాయి తరలిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి సుమారు రూ.8 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన మమతా దిగాల్ ప్రస్తుతం నవీ ముంబైలో నివాసం ఉంటుంది. ఆమె భువనేశ్వర్ నుంచి ముంబైకి వెళ్తున్న సమయంలో బేగంపేట వద్ద భారీ లగేజ్‌తో అనుమానాస్పదంగా కనిపించడంతో.. ఈగిల్ అధికారులు పట్టుకున్నారు.

ఆమె సూట్‌కేస్?లు తనిఖీ చేయగా తొమ్మిది ప్యాకెట్ల గంజాయి బయటపడింది. విచారణలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ముంబైకి చెందిన డ్రగ్ పెడ్లర్ అశోక్ ఆదేశాల మేరకు భువనేశ్వర్‌కు వెళ్లినట్లు, అక్కడ గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయి ఉన్న సూట్‌కేస్‌ను అందుకున్నట్లు మమతా తెలిపింది. ఒక్కో గంజాయి బ్యాగ్ తరలింపుకు రూ.10 వేల చొప్పున అశోక్ చెల్లిస్తానని చెప్పినట్లు వెల్లడించింది. అశోక్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

మరో ఘటనలో ఎక్సైజ్ శాఖ స్పెషల్ టీమ్ నాంపల్లి మంగారు బస్తీలోని ఓ ఇంటిపై దాడులు నిర్వహించింది. గణేష్, సరళ అనే ఇద్దరు వ్యక్తులు ఇంట్లోనే గంజాయిని చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు సోదాలు చేపట్టారు. వారి వద్ద నుంచి 1.3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 180 చిన్న ప్యాకెట్లు బయటపడ్డాయి. ఈ కేసులో మహమ్మద్ సోహైల్, యు.సీతల్ అనే మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిని త్వరలోనే పట్టుకుంటామని అధికారులు వెల్లడించారు.

# వరదలతో ఈవీ కారు బ్యాటరీ డ్యామేజ్.. బీమా కంపెనీకి షాకిచ్చిన వినియోగదారుల కమిషన్

బీమా క్లెయిమ్‌ను అన్యాయంగా తిరస్కరించినందుకు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీపై కీలక తీర్పు వెలువడింది. హైదరాబాద్ వరదల కారణంగా దెబ్బతిన్న ఎలక్ట్రిక్ కార్ బ్యాటరీకి పరిహారం చెల్లించాలంటూ రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. సేవల్లో లోపం స్పష్టంగా ఉందని తేల్చిన కమిషన్.. బీమా సంస్థ రూ.7.07 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

వరదలతో ఈవీ కారు బ్యాటరీ డ్యామేజ్.. బీమా కంపెనీకి షాకిచ్చిన వినియోగదారుల కమిషన్

బీమా క్లెయిమ్‌ను అన్యాయంగా తిరస్కరించినందుకు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీపై కీలక తీర్పు వెలువడింది. హైదరాబాద్ వరదల కారణంగా దెబ్బతిన్న ఎలక్ట్రిక్ కార్ బ్యాటరీకి పరిహారం చెల్లించాలంటూ రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. సేవల్లో లోపం స్పష్టంగా ఉందని తేల్చిన కమిషన్.. బీమా సంస్థ రూ.7.07 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

హైదరాబాద్ మహానగరంలోని దిల్‌షుక్‌నగర్‌కు చెందిన సీబీఎస్ ఏజెన్సీస్ అనే సంస్థ 2022 ఫిబ్రవరి 10 నుంచి ఒక ఎలక్ట్రిక్ కారును ఉపయోగిస్తోంది. ఈ వాహనానికి సంబంధించి 2023 ఏప్రిల్‌లో రూ.13.84 లక్షల విలువైన ప్రైవేట్ కార్ స్టాండలోన్ ఓన్ డ్యామేజ్ పాలసీని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి తీసుకుంది. అయితే అదే నెల చివర్లో హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఇంటి బయట నిలిపిన కారు నీటమునిగి తీవ్రంగా దెబ్బతింది. మే 4న వాహనాన్ని అధికారిక సర్వీస్ సెంటర్ అయిన తేజస్వీ ఆటోమొబైల్స్‌కు తరలించారు.

కారును పరిశీలించిన సర్వీస్ సెంటర్ సిబ్బంది.. ఏబీఎస్ కంట్రోలర్ మార్పిడికి రూ.20 వేలుగా, బ్యాటరీ పూర్తిగా దెబ్బతినడంతో రూ.7,07,589.75 ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అయినప్పటికీ బీమా కంపెనీ నియమించిన సర్వేయర్ జూలై 31న క్లెయిమ్‌ను తిరస్కరించాడు. నష్టం ప్రమాద కారణాలతో సరిపోలడం లేదని స్పష్టం చేశాడు. ఈ నిర్ణయంపై సంస్థ ఐఆర్?డీఏఐ గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది దీంతో సీబీఎస్ ఏజెన్సీస్ మేనేజింగ్ పార్ట్‌నర్ సంతోష్ దయానంద్ 2023 డిసెంబర్ 28న వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు.

వాహన మరమ్మతులు, పార్కింగ్ ఛార్జీలు, అద్దె వాహన ఖర్చులు, వ్యాపార నష్టం, మానసిక వేదన కలిపి రూ.17 లక్షలకు పైగా పరిహారం కోరారు. విచారణ అనంతరం కమిషన్ కీలక వ్యాఖ్యలు చేసింది. వరదల వల్ల జరిగిన నష్టాన్ని సమగ్రంగా పరిశీలించకుండా.. సర్వేయర్ నేరుగా క్లెయిమ్‌ను తిరస్కరించడం స్పష్టమైన సేవా లోపమని పేర్కొంది. అయితే పార్కింగ్ ఛార్జీలు, వ్యాపార నష్టం వంటి అంశాలకు పక్కా ఆధారాలు లేవని భావించి వాటిని కొట్టివేసింది. ఫలితంగా యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ బ్యాటరీ నష్టానికి రూ.7,07,589.75ను, కేసు దాఖలు చేసిన తేదీ నుంచి అమలు వరకు 9 శాతం వడ్డీతో పాటు.. సర్వీస్ ఛార్జీల కింద రూ.20 వేలు, మానసిక వేదనకు పరిహారంగా 50 వేల రూపాయలను 45 రోజులలోగా చెల్లించాలని కమిషన్ ఆదేశించింది.

## బిఆర్ఎస్ కార్యకర్త ముస్తఫా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గోలి సంతోష్



**గజ్వేల్ జనవరి 23, (నేటి తరం )**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రెండవ వార్డులో బిఆర్ఎస్ కార్యకర్త ముస్తఫా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, మానవసేవే మాధవసేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నిరుపేద కుటుంబాలకు నా వంతు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, అన్నారు

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తిదాయకం కావాలి

**– వేలూరు లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జన్మదిన వేడుకలు.**



**గజ్వేల్ జనవరి 23 (నేటి తరం)**
వర్గల్ మండలం వేలూరులో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు శ్రీ నూతన గౌడ సంఘం ఎక్సక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులు సర్పంచ్ ఎల్లమ్మ, ఉపసర్పంచ్ వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పాపిరెడ్డి హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాల వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ కటక్ లోని ఒక సంపన్న కుటుంబంలో జన్మించారు.అయన భారత దేశం యొక్క గొప్ప స్వాతంత్ర్య సమరయోదు సాయుధ పోరాటం ద్వారా అంగ్లేయులను భారత దేశం నుండి తరిమి కొట్టవచ్చునని అయన నమ్మి సిద్ధాంతం ఉన్నా వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**మునుగోడు నేటితరం**
వసంత పంచమి పర్వదినం సందర్భంగా మండలం మునుగోడు గ్రామం రామకృష్ణాపురం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను బండారు అనిత ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బీసం గంగరాజు బీసం జగదీష్, మెట్టు శంకర్,ఈర్ల శ్రీను, బండారు శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా టెంజు నూతన కమిటీ నియామకం :

» జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి
» కన్వీనర్ గా ఎర్రోళ్ల కృష్ణ, కో-కన్వీనర్ గా ఉదయ్ కుమార్
» స్థానిక, ప్రాంతీయ మీడియా సమస్యలకు నిరంతర పరిష్కారం కోసం కమిటీ లక్ష్యాలు





**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నేటితరం)**
తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ (టెంజు) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం నూతన కమిటీని ఘనంగా నియమించడం జరిగింది. ఈ కమిటీకి ఎర్రోళ్ల కృష్ణ కన్వీనర్ గా, ఉదయ్ కుమార్ కో-కన్వీనర్ గా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. కమిటీ నియామక కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, టీయూడబ్ల్యూజే (TUWJ) టెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకట్, ప్రధాన కార్యదర్శి కొలెపాక వెంకట్ ముఖ్యపాత్ర వహించారు. కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు, యూనియన్ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మరియు టీయూడబ్ల్యూజే అధికారులు మాట్లాడుతూ, జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యలు, ఉద్యోగ భద్రత, సంక్షేమం, న్యాయం కోసం కొత్త కమిటీ నిరంతరంగా సమర్థవంతమైన కృషి చేయాలన్న దృష్టిని తెలియజేశారు. కొత్తగా ఏర్పడిన కమిటీ స్థానిక, ప్రాంతీయ మీడియా నిపుణుల సమస్యలను చర్చించడమే కాకుండా, పత్రికా వృత్తిలో న్యాయం, మద్దతు, సంక్షేమ కార్యక్రమాలను ప్రధానంగా ముందుకు తీసుకెళ్ళనుందని స్పష్టం చేశారు.
టెంజు కుత్బుల్లాపూర్ కమిటీ భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమాన్ని మరింత మెరుగుపరిచే పథకాలను, ప్రాధాన్యతా కార్యక్రమాలను చేపట్టనుందని స్థానిక మీడియా వర్గాలు ఆశాభావంతో పేర్కొన్నారు.

## స్వయంకృషితోనే ఎదగాలి.. గౌరవం పొందాలి: మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్

మొదటి పేజీ తరువాయి
అనంతరం శైలజా కిరణ్ మాట్లాడుతూ.. దేశాన్ని సమైక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లబభాయ్ పటేల్ పాత్ర ఎనలేనిదన్నారు. 565 సంస్థానాలను విలీనం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఉప ప్రధానిగా, హోంమంత్రిగా ఆయన అందించిన సేవలు శ్లాఘనీయమని కొనియాడారు. ఆయన నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మార్గదర్శి సిబ్బంది ద్వారా లక్ష మొక్కలు నాటామని.. ఇప్పుడు 10 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తమ జీవితంలో 100 మొక్కలైనా నాటాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారితో ప్రేమగా మెలగాలని సూచించారు.

## కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ..

మొదటి పేజీ తరువాయి
నెల్లూరు: తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో విచారణను సిట్ ముగించింది. నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. 15 నెలలపాటు 12 రాష్ట్రాల్లో సిట్ విచారణ సాగింది. బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు పొమిల్ జైన్, విపిన్ జైన్ కీలక సూత్రధారులుగా గుర్తించారు. ఏపీతోపాటు 12 రాష్ట్రాలకు చెందిన సంస్థలు, వ్యక్తుల హస్తం ఉన్నట్లు సిట్ వెల్లడించింది. ఛార్జిషీట్‌లో 24 మందిని నిందితులుగా సిట్ పేర్కొంది. మరో 12 మంది హస్తం ఉన్నట్లు కోర్టుకు అధికారులు తెలిపారు. తొలుత కల్తీ నెయ్యి కేసు విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను నియమించగా.. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైంది. కేసు మూలాలు తొలుత తమిళనాడులో ఉన్నట్లు దర్యాప్తు బృందాలు భావించాయి.
విచారణలో సీబీఐలోని డీఎస్పీలు, సీఐలతోపాటు రాష్ట్రానికి చెందిన 30 మంది అధికారులు పాల్గొన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) నుంచి జేడీ వీరేశ్ ప్రభు, విశాఖపట్నం డీఐజీ మురళీ రాంబా, రాష్ట్రం నుంచి గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, విశాఖ రేంజి డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి డాక్టర్ సత్యేన్‌కుమార్ పాండా సభ్యులుగా ఉన్నారు. తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావును సీబీఐ డైరెక్టర్.. విచారణాధికారిగా నియమించడంతో దర్యాప్తులో ఆయన కీలకంగా వ్యవహరించారు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రశ్నావళి రూపొందించడం, నిందితులను విచారించారు.

## వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించిన లిటిల్ లిల్లీ స్కూల్

» సరస్వతి పూజ, హోమం, అక్షరాభ్యాసంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న కార్యక్రమం



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నేటితరం):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో ఉన్న లిటిల్ లిల్లీ స్కూల్ లో వసంత పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ పూజ, సరస్వతి హోమం, అక్షరాభ్యాస కార్యక్రమాలు స్కూల్ చైర్పర్సన్ మంజుల ప్రకాష్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి.
ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పలువురు చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి వారిని ఆశీర్వదించారు. విద్యే నిజమైన ఆయుధమని, చిన్న వయసులోనే విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చుకోవడం ద్వారా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు.
విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని భక్తి గీతాలు, ఆధ్యాత్మిక స్తోత్రాలతో వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించడమే లిటిల్ లిల్లీ విద్యాసంస్థల లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి కోసం ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.
అదేవిధంగా జీడిమెట్ల గ్రామంలోని దాత్రిక్ మోడల్ స్కూల్‌లో వసంత పంచమి సందర్భంగా నిర్వహించిన సరస్వతి పూజ కార్యక్రమంలోనూ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, సతీష్, సతీష్ చక్రవర్తి, ఎశ్వంత్, పాపయ్య దొర, శ్రవణ్ బోస్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.వసంత పంచమి సందర్భంగా విద్యాసంస్థల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో విద్యాపట్ల భక్తి, నైతిక విలువలు, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించాయని స్థానికులు అభినందించారు.

## జాతి గుండెల్లో చిరంజీవిగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్

» జగద్గిరిగుట్టలో నేతాజీ జయంతి వేడుకలు -- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ వ్యాఖ్యలు





**జగద్గిరిగుట్ట, జనవరి 23 (నేటితరం):**
భారత స్వాతంత్ర్య సమరయోధుడు, అసమాన ధైర్య సాహసాల ప్రతీక నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జగద్గిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సిపిఐ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్‌బ్రిటిష్ వలస పాలనను తరిమికొట్టాలంటే ప్రజల్లో రాజకీయ చైతన్యంతో పాటు సైనిక శిక్షణ కూడా అవసరమని గ్రహించిన తొలి విప్లవ నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆ లక్ష్యంతోనే ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి వేలాది మందికి సైనిక శిక్షణ ఇచ్చి దేశభక్తిని రగిలించిన మహానాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.
జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసినప్పటికీ గాంధీజీ విధానాలకు భిన్నంగా ఆలోచిస్తూ, భారతదేశంలో సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పాలని కలలు కన్నారు. అందుకోసం ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి మద్దతు కూడగట్టిన అపూర్వ నాయకుడు నేతాజీ అని కొనియాడారు. యువత కేవలం చదువుకే పరిమితం కాకుండా తమ జ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించాలని ఆనాడే నేతాజీ బోధించారని గుర్తుచేశారు. "నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెడతాను" అనే నినాదంతో కోట్లాది మందిలో త్యాగ భావనను నాటిన మహానాయకుడు నేతాజీ అని అన్నారు. నేటికీ తరువాతి తరాలు తమ పిల్లలకు సుభాష్ చంద్రబోస్ అనే పేరు పెట్టుకోవడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమని, అదే ఆయన ఆశయాలు ఇంకా బతికున్నాయన్న నిదర్శనమని ఉమా మహేష్ వ్యాఖ్యానించారు. యువత నేతాజీ స్ఫూర్తితో సమాజ మార్పు కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి కే. స్వామి అధ్యక్షత వహించగా, సహాయ కార్యదర్శులు రాములు, హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, సిపిఐ నాయకులు దుర్గయ్య, కె. వెంకటేష్, రవి, సామెల్, యాదగిరి, శ్రీనివాస్ చారి, నారాయణ మేస్త్రి, యువజన నాయకులు కీర్తి, వంశీ, సుంకిరెడ్డి, నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయకుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి : కూన శ్రీనివాస్ గౌడ్

» గాజులరామారం వరసిద్ధి వినాయక దేవాలయ తృతీయ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కంటెస్టెడ్ కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నేటితరం):------------**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని రావి నారాయణరెడ్డి ఈస్ట్‌లో గల శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వరసిద్ధి వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, స్వామివారి కృప కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, శాంతిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.
అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీనివాస్ గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.
ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ , భాస్కర్ , మురళీకృష్ణ , సోమేశ్ , మల్లేష్ , కోటేశ్వరరావు , జంగారావు , యాదవరావు , మన్మధరావు , ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు హక్కు: కలెక్టర్ మను చౌదరి.

» ఓటు వినియోగం ప్రాధాన్యత పై ప్రజలో అవగాహన.
» పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు.








**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 23 నేటితరం**
చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు హక్కు ముఖ్యమైనది : జిల్లా కలెక్టర్ మను చౌదరి.
ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జరుపుకునే ఓటర్ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ – – మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధిక గుప్తా, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యత గురించి కలెక్టర్ వివరించారు, సిబ్బందిచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురువారం రోజు జరిగిన ముగ్గుల పోటీ, క్యారమ్స్, చెస్, టగ్ అఫ్ వార్ ఈవెంట్స్ లో విజేతలుగా నిలిచిన సిబ్బందికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమానంతరం జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు కలిసి My India-My Vote అంటూ ర్యాలీ నిర్వహించి ఓటు వినియోగం ప్రాధాన్యత పై ప్రజలో అవగాహన కల్పించడం జరిగింది.

## సుభాష్ నగర్ లో రోడ్డు పనులపై అధికారుల నిర్లక్ష్యం

» తవ్వి వదిలేసిన రోడ్లతో ప్రజలకు నరకయాతన -- తక్షణ చర్యలు తీసుకోవాలని డీఈను కలిసిన ఆకుల సతీష్ టీం





**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నేటితరం):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జిహెచ?ంసి సుభాష్‌నగర్ 130 డివిజన్ భవానీనగర్ ప్రాంతంలో రోడ్లు తవ్వి నెలల తరబడి తిరిగి రోడ్లు వేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శాంక్షన్ పొందిన రోడ్డు, డ్రైనేజీ పనులు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తవ్విన రోడ్ల కారణంగా వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు నిలిచి దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం వస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందన్న ఆందోళనను వ్యక్తం చేశారు.
ఈ సమస్యలపై స్పందించిన ఆకుల సతీష్ టీం, స్థానికులతో కలిసి కొంపల్లి సర్కిల్ డిప్యూటీ ఇంజనీర్‌ను కలిసి తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేసింది. రోడ్డును కబ్జా చేసిన వ్యక్తికి సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం, లేఅవుట్‌కు విరుద్ధంగా కబ్జా జరిగితే హైడ్రా (న్ణ=ూ) అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తామని తెలిపారు.అదేవిధంగా, సమస్య లేని ప్రాంతాల్లో కనీసం 80 మీటర్ల వరకు అయినా రోడ్డు, డ్రైనేజీ పనులు వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డిని ఫోన్ ద్వారా కోరినట్లు తెలిపారు. ప్రజలను రోడ్డు లేక ఇబ్బందులకు గురిచేస్తే సహించబోమని స్పష్టం చేయగా, డిప్యూటీ కమిషనర్ తక్షణమే పరిశీలించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు ఆకుల సతీష్ టీం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్‌తో పాటు నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, పాండు, శ్యామ్ రెడ్డి, రవి తదితరులు, స్థానిక బస్తీ నాయకులు పాల్గొని ప్రజా సమస్యలపై ఐక్యతతో తమ గళాన్ని వినిపించారు.

# కుత్బుల్లాపూర్‌లో భక్తి రంజిత ఆధ్యాత్మిక వేడుకలు -- ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి

» అన్నపూర్ణేశ్వరి ఆలయంలో దత్తాత్రేయ దినోత్సవం, వరసిద్ధి వినాయక దేవాలయంలో మూడో వార్షిక మహోత్సవం వేడుకలు

**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నేటితరం);**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రెండు వేర్వేరు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మొదట, మాతా యోగా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయంలో దత్తాత్రేయ దినోత్సవం సందర్భంగా సరస్వతి అలంకరణ,





వేదపారాయణ కార్యక్రమాలు ఘనంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు యోగాచార్య జగన్ గురూజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదుపరి, గాజులరామారం డివిజన్ పరిధిలోని రవి నారాయణ రెడ్డి నగర్ ఈస్ట్‌లో గల శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో మూడో వార్షిక మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో కూడా కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున ఈ వేడుకలకు హాజరయ్యారు.

కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ, "ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి మానసిక శాంతి, సద్గుణాలను అందిస్తాయి. ఆలయ అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ అందిస్తాను" అని తెలిపారు. ఈ రెండు కార్యక్రమాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భక్తుల ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచాయి.

# సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు శాశ్వత స్ఫూర్తి

» 290 డివిజన్ సుభాష్ నగర్ లో నేతాజీ 128వ జయంతి వేడుకలు

» ముఖ్యఅతిథిగా కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నేటితరం):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 290 డివిజన్ సుభాష్ నగర్ ఆటో స్టాండ్ జంక్షన్ వద్ద మహానేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేకేయం ట్రస్ట్ చైర్మన్ డ కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్



మాట్లాడుతూ, సుభాష్ చంద్రబోస్ జీవితం ఈనాటి యువతరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, త్యాగాలు ఎనలేనివని, అవి భారత చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన పోరాటం ప్రతి యువకుడిలో దేశభక్తిని, సేవాభావాన్ని పెంపొందించేలా ఉందని తెలిపారు. నేటి యువత సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోనేటి నాగేశ్వరరావు , వీరేశం , డివిజన్ జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి , డివిజన్ మహిళా అధ్యక్షురాలు తులసి , ఆటో యూనియన్ అధ్యక్షుడు విజయ్తో పాటు కాంగ్రెస్ నాయకులు దాత్రిక శ్రీనివాస్, రంగనాథ్, జగదీష్, పరుశరాములు, త్రిమూర్తులు, సోలేమన్ తదితరులు పాల్గొని నేతాజీకి నివాళులు అర్పించారు.

# వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఓల్డ్ బోయిన్పల్లి యూరో కిడ్స్ పాఠశాల

ఓల్డ్ బోయిన్పల్లి: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్పల్లి యూరో కిడ్స్ పాఠశాలలో వేడుకలను ఎంతో ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని పండుగకు ప్రత్యేకమైన వాతావరణాన్ని సృష్టించారు.

వసంత పంచమి భారతీయ సంస్కృతిలో విద్య, జ్ఞానం, కళలకు ప్రతీకగా నిలిచిన పర్వదినం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణను పసుపు రంగు పూలు, రంగురంగుల అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. పాఠశాలంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.

కార్యక్రమం ప్రారంభంలో సరస్వతి దేవి చిత్రానికి పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు వసంత పంచమి




ప్రాముఖ్యతపై చక్కని మాటలు చెప్పారు. కొందరు విద్యార్థులు కవితలు చదివి, మరికొందరు భక్తిగీతాలు ఆలపించి, నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఎంతో ఆనందపరిచాయి.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "వసంత పంచమి లాంటి పండుగలు పిల్లల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుతాయి. ఇలాంటి కార్యక్రమాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా సృజనాత్మకతను కూడా వెలికితీస్తాయి" అని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు పండుగ ప్రాముఖ్యతను వివరించి, విద్య యొక్క విలువను తెలియజేశారు.

తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహించిన ఈ వేడుకలు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

మొత్తంగా వసంత పంచమి వేడుకలు ఓల్డ్ బోయిన్పల్లి యూరో కిడ్స్ పాఠశాలలో ఎంతో విజయవంతంగా, ఆనందకర వాతావరణంలో ముగిశాయి.

# శాఖాపూర్ గ్రామాన్ని రాజీవ్ గాంధీ నగర్ గా నామకరణం

**పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి**

పరిగి మున్సిపల్ పరిధిలోని శాఖాపూర్ గ్రామాన్ని రాజీవ్ గాంధీ నగర్ గా నామకరణం చేసిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మల్లెమోని గూడెం గ్రామంలో దగ్ధమైన మూడు ఇండ్లకు బదులుగా ఇల్లు మంజూరు చేయుట గురించి ప్రభుత్వానికి లేక రాయడం జరిగిందని అన్నారు.

గ్రామంలో ఉన్న 14 ఎకరాలలో పేదలకు ఇల్లు కట్టిస్తానని, మల్లెమోని గూడ గ్రామంలో ఇల్లు లేని వారికి తప్పనిసరిగా



ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ రాహుల్ గాంధీ సేవలు మరువలేనివి అని అన్నారు.ఇల్లు లేని వారికి రాజీవ్ గాంధీ గ్రామ పేద ప్రజలకు జవహర్ యోజన అని పేరు పెట్టి కేంద్రం నుండి నేరుగా డబ్బులు గ్రామపంచాయతీకి వచ్చే విధంగా కృషి చేసిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. అందుకే శాఖాపూర్ గ్రామానికి రాజీవ్ గాంధీ నగరని పేరు పెట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ , ఆరిఫ్ పటేల్, కుదుముల వెంకటేష్, వెంకటరామిరెడ్డి, బుర్కని బాలు, ఆనెం. ఆంజనేయులు,మహమ్మద్ మౌలానా,అజ్మీర్, ఖలీల్,

# అక్షర దీవెన: శిశు మందిరంలో ఘనంగా 'వసంత పంచమి' వేడుకలు

**విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన డాక్టర్ శేఖర్ ఉ గ్రంథలయ కమిటీ**

షాద్ నగర్ టౌన్: విద్యల తల్లి సరస్వతి దేవి జన్మదినమైన 'వసంత పంచమి' పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని సరస్వతి శ్రీ శిశు మందిరంలో వేడుకలు అంబరాన్నంటాయి. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం, సరస్వతి పూజ మరియు హోమాలు ఘనంగా నిర్వహించారు.

ఈ శుభ సందర్భంగా అమృత చిల్డ్రన్ హాస్పిటల్ ఎం.డి డాక్టర్ శేఖర్, గ్రంథలయ కమిటీ సభ్యులు కలిసి విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.



? "పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. సరస్వతి దేవి కృపతో విద్యార్థులందరూ గొప్ప ప్రయోజకులు కావాలి" అని ఆయన ఆకాంక్షించారు.

? గ్రంథలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ నక్క బాలరాజ్ యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ సి. వీరేశం, ఆర్గనైజర్ అల్వాల దర్శన్ గౌడ్, డైరెక్టర్ అనిల్ కుమార్ యాదవ్, శివ రాములు యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

వసంత పంచమి సందర్భంగా పాఠశాల ప్రాంగణం పసుపు వర్ణంతో శోభాయమానంగా మారింది. చిన్నారుల సామూహిక అక్షరాభ్యాసాలు, హోమ గుండం నుండి వెలువడిన వేద మంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది గోపాల్ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# అందరివాడు మన "కేకే" సేవా గుణంలో సాటిలేని కృష్ణ

**3000 మందికి అన్నదానం..**

**కేకే కృష్ణను ఘనంగా సన్మానించిన బీఎస్పీ నేతలు**

షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా:

రాజకీయాలకు అతీతంగా మానవత్వమే పరమావధిగా దూసుకుపోతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేకే కృష్ణ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి జన్మదినం సందర్భంగా షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సభకు విచ్చేసిన సుమారు 3000 మందికి తన సొంత ఖర్చులతో భోజన సౌకర్యం కల్పించి 'అన్నదాత'గా నిలిచారు.

కేకే కృష్ణ చేసిన ఈ సామాజిక సేవను గుర్తిస్తూ, బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా



సన్మానించారు.

"దళితులకు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే కేకే కృష్ణ మనసు వెన్నలాంటిది. పార్టీ ఏదైనా సరే, సామాజిక బాధ్యతతో ఆయన స్పందించే తీరు అభినందనీయం" అని దొడ్డి శ్రీనివాస్ కొనియాడారు.

?కార్యక్రమంలో పాల్గొన్నవారు: తుంపల్లి సర్పంచ్ రామచంద్రయ్య, పర్వతాపూర్ మల్లేష్, గుట్ట రాజ్ మరియు ఇతర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని కృష్ణను అభినందించారు.

?"మంచి కార్యక్రమం కోసం ఎవరూ ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ భోజన ఏర్పాట్లు చేశాను. ప్రజల సేవలో ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాను."

?పార్టీల హద్దులు చెరిపేసి, సామాజిక స్పృహతో కేకే కృష్ణ చేసిన ఈ పని ఇప్పుడు నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. అందరితో కలుపుగోలుతనంగా ఉంటూ సహాయం అందించే ఆయనను "అందరివాడు కేకే" అంటూ స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## వీరశైవ లింగయాత్ లింగ బలిజ ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమం

**పటేల్ జయలక్ష్మ జగదీశ్వర్ మాజీ సర్పంచ్ మిట్ట కోడూరు**

రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వీరశైవ లింగాయత్ బసవ భవనము కోకాపేట్ దగ్గర రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవము, 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయనైనది కావున ఇట్టి కార్యక్రమమునకు వీరశైవ లింగాయత్ లింగ బలిజ బంధు మిత్రులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా మిట్ట కోడూరు మాజీ సర్పంచ్ పటేల్ జయలక్ష్మ జగదీశ్వర్ కోరారు.

## విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్యా నాయక్**



విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి క్రమశిక్షణను అలవర్చుకోవాలి కుల్కచర్ల మండల కేంద్రములో వివేకానంద విద్యాసంస్థల ప్రాంగణంలో జాతీయ స్థాయిలో అండర్ -16 విభాగంలో కబడ్డీ క్రీడ ఎంపిక కార్యక్రమంలో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పాత్లావత్ గట్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గట్యానాయక్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు క్రీడ ప్రావీణ్యం పొందాలని, క్రమశిక్షణతో మెలగాలని, విద్యాబుద్ధులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో తన వంతు సహాయ సహకారాలు క్రీడాభివృద్ధికి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ ప్రతినిధులు కే. రవీందర్ నాయక్, యం. రవీందర్ నాయక్, జిల్లా జేఏసీ కన్వీనర్ గాంగ్యనాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు సుభాష్ నాయక్, సక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గడిసింగాపూర్ లో జాతీయ నేషనల్ ఓటర్స్ డే

పరిగి మండలం గడిసింగాపూర్ లో జాతీయ ఓటర్స్ డే ను జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో




జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,పాఠశాల ప్రధానో పాధ్యాయులు,జంపుల,వెంకట్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి మొగులయ్య,విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్**

జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా



కుల్కచర్ల మండలంలోని ఇటుకల బట్టీని పోలీసులు సందర్శించారు. ఈ సందర్భంగా ఇటుకల ఫ్యాక్టరీ యజమానులు, డ్రైవర్లకు మోటార్ వాహనాల చట్టంకు సంబంధించిన నిబంధనలను ఎస్ఐ రమేష్ కుమార్ వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భారీ వాహనాలను అధిక లోడుతో నడపకూడదని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. అలాగే ఇటుకల ఫ్యాక్టరీలలో బాల కార్మికులను పనిచేయించకూడదని, పిల్లలను పనులకు వినియోగించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ చట్ట నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు తెలిపారు.

## భీమా చేయండి ధీమాగా ఉండండి

### సైబర్ నేరల పట్ల జాగ్రత్తగా ఉండండి

నర్వ మండలంలోని లంకాల గ్రామంలోనీ పంచాయతీ కార్యాలయం దగ్గర విడ్స్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో విలేజ్ లెవెల్ ఫైనాన్షియల్ లిటరసీ క్యాంప్ నిర్వహించారు. తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్,విడ్స్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ శశిధర్ రావు మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి బ్యాంకులలోని




ఖాతాలు,ఈ కేవైసీ నామిని క్లైమ్,సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన,ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన ఇన్సూరెన్స్ లతో పాటు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టి జి బి ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్,ఏ పి ఎం చంద్రశేఖర్, పాటు గ్రామ ఉపసర్పంచ్ విజయ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి రాజబాబు,విడ్స్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ శశిధర్ రావు,రవికుమార్,అనిత తదితరులు పాల్గొన్నారు.

# 49 శుక్రవారాలుగా నిర్విరామంగా అన్నప్రసాద వితరణ

**– వసంత పంచమికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమం**





**(నేటితరం) ప్రతినిధి వీణవంక జనవరి 23**
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల ప్రముఖ పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో, దాతల సహకారంతో గత 49 శుక్రవారాలుగా నిర్విరామంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సేవా కార్యక్రమం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల భక్తుల నుంచి విశేష స్పందన పొందుతోంది.
49వ శుక్రవారం సందర్భంగా వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా అన్నప్రసాద వితరణను నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ,
"ఆలయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పేపర్ ప్లేట్లు, డిస్పోజల్ గ్లాసులు పూర్తిగా నివారించి, మోదుగాకులు లేదా అరటాకుల విస్తార్లలో భోజనం వడ్డిస్తున్నాం. ఇది భక్తి సేవతో పాటు ప్రకృతి సంరక్షణకు కూడా తోడ్పడుతుంది" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముక్తవరపు శ్రీధరాచార్యులు, అమ్మ ఫౌండేషన్ సభ్యులు గోనెల చంద్, దూలం రాజయ్య, దూలం వెంకటేష్, గాండ్ల లింగయ్య, అర్సం శ్రీనివాస్, ముద్దసాని మల్లయ్య, దూలం రమేష్ తో పాటు పలువురు గ్రామస్థులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ విప్ ను కలిసిన మున్సిపల్ కమిషనర్



**(నేటితరం) ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కె.సంపత్ కుమార్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పూల మొక్క అందించి, మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మున్సిపల్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్



**(నేటితరం) ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ కమిషనర్ గా కే సంపత్ కుమార్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజలు మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్సిపల్ కు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో కార్యాలయంలోనే ఉంటానని తెలిపారు. బాధ్యతలు చేపట్టిన కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# కృష్ణవేణి విద్యా సంస్థలలో సామూహిక అక్షరాభ్యాసం





**(నేటితరం) ప్రతినిధి గోదావరిఖని జనవరి 23:**
కృష్ణవేణి విద్యాసంస్థలలో శుక్రవారం వసంత పంచమి చదువుల తల్లి సరస్వతి మాత పుట్టినరోజు (వసంత పంచమి) పురస్కరించుకొని అడ్డగుంటపల్లి, ఎన్టిపిసిలో చిన్నారి పిల్లల చేత సరస్వతీ మాత కటాక్షము లభించుటకై చిన్నారి పిల్లల చేత పలక బలపం పట్టుకొని వేదమంత్రాలతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి, వేద పండితులైన శ్రీ సంతోష్ సమక్షంలో పాఠశాలలో గల సరస్వతీ మాత విగ్రహానికి పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు వారి వారి పిల్లలను వేద పండితులైన సంతోష్ సమక్షంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పిల్లలను పలక బలపం పట్టుకొని ఓనమాలను పలకపై దిద్దించారు. అంతేకాకుండా 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతిలో అడుగుపెడుతున్న సందర్భంగా వాళ్లకు కూడా వేదపండితులు సంతోష్ చేత పూజ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోషకులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందమును పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

# బిఆర స్ పార్టీలో చేరిన పలువురు యువకులు





**(నేటితరం) ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని 26వ వార్డుకు చెందిన పలువురు యువకులు బిఆర?స్ పార్టీ సినియర్ నాయకులు ఇన్నాడి సత్యనారాయణ రెడ్డి, చీటి రాధాకిషన్ రావు ఆధ్వర్యంలో సుమారు 30మంది యువకులు శుక్రవారం బిఆర?స్ నియెజక వర్గ ఇంఛార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో బిఆర?స్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన చందనం శ్రీనివాస్ తో పాటు 30 మంది యువకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా మామిండ్ల జమున-కనకరాజుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజి కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్,గోలి మహేష్,సిరిగిరి చందు,ఆంజత్ పాషా,దుర్శెట్టి ప్రేమ్ చారీ,బోల్గం దేవరాజు తదితరులు ఉన్నారు.

# అంతర్ జిల్లా గొర్రెల దొంగల ముఠా అరెస్ట్

**– 40 గొర్రెలు స్వాధీనం**
**– చందుర్తి సిఐ జి. వెంకటేశ్వర్లు**



**(నేటితరం) ప్రతినిధి వేములవాడ**
చందుర్తి మండలం మర్రిగడ్డ శివారులో ఈనెల 11న గొర్రెలను దొంగతనం చేసిన అంతర్ జిల్లా గొర్రెల దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని చందుర్తి సిఐ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం చందుర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11న గంభీరావుపేట గ్రామానికి చెందిన బుర్రబోయిన కుంటయ్య, లంబ తిరుపతి, ఎక్కలదేవి పర్వతాలు తమ గొర్రెలను మర్రిగడ్డ గ్రామా శివార్లో మంద పెట్టుకోగా, గుర్తుతెలియని దొంగలు 20 గొర్రెలను దొంగిలించినారని చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా చందుర్తి ఎస? రమేష్, పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలతో నిందితులైన కోట పోచయ్య గోల్లేని కుమార్, అనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా గత కొన్ని రోజుల నుండి, సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో కార్, ట్రాలీ, ఆటోలో గొర్రెలను దొంగతనం చేస్తున్నామని తెలిపారని, మిగతా ఇద్దరు నిందితుల పరారీలో ఉన్నారని సిఐ తెలిపారు. నిందితులపై తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, వరంగల్, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో గొర్రెల దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నారని, కేసులు ప్రస్తుతం కోర్టులో నడుస్తున్నాయని, చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించిన చందుర్తి ఎస్,ఐ రమేష్,కానిస్టేబుల్ రవి, ప్రమోద్, మనోహర్ లను సిఐ అభినందించారు.

# వేదం ఉన్నత పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**(నేటితరం) కరీంనగర్ జనవరి 23**
రాంనగరంలోని వేదం ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. వేద పండితులతో సరస్వతి పూజ నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసము చేశారు. నూతనంగా అక్షరాభ్యాసం చేపించిన చిన్నారులకు పలక బలపం తోపాటు వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ , పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# 7వ వార్డు - మార్పుకు సంకల్పం

పంతాటి రవీందర్ -- పోరాటమే నా రాజకీయము
ఇది సాధారణ ఎన్నిక కాదు.
ఇది నిర్లక్ష్యానికి శిక్ష, అవినీతికి చెక్, అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్.
ప్రజల సమస్యలపై సంవత్సరాలుగా ప్రశ్నించిన గొంతూ
ఇప్పుడు ప్రశ్నలతో కాదు -- పరిష్కారాలతో పాలించే నాయకత్వంగా ముందుకు వస్తోంది.
ఆ గొంతే పంతాటి రవీందర్.
సీనియర్ జర్నలిస్టుగా అధికారాన్ని ప్రశ్నించాడు.
ఇప్పుడు కౌన్సిలర్?గా ప్రజల హక్కులు సాధించేందుకు అధికారాన్ని నడిపిస్తాడు.
పదవుల కోసం కాదు -- ప్రజల భవిష్యత్తు కోసం రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు.



లిలి"మీ ఓటు నాకు అధికారం కాదూ
మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత"లిలి

-- ఇదే నా రాజకీయ ప్రమాణం.
తాగునీరు లేకపోతే -- ప్రశ్నిస్తాను.
డ్రైనేజీ నిలిచిపోతే -- పోరాడతాను.
రోడ్లు గుంతలమయమైతే -- పని చేయిస్తాను.
అభివృద్ధి ఫైళ్లలో ఆగితే -- గడ్డమీదకి తెస్తాను.
ఫైళ్లలో అభివృద్ధి కాదూ
ప్రతి వీధిలో అభివృద్ధి -- ఇదే నా లక్ష్యం.
అవినీతి లేని పాలన,
భయంలేని పోరాటం,
రాజీ లేని అభివృద్ధి --
ఇదే పంతాటి రవీందర్ రాజకీయ విధానం.
"24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్ కావాలంటే --
ఆ పేరు పంతాటి రవీందర్".
పార్టీలకు అతీతంగా 7వ వార్డు అభివృద్ధే నా అజెండా.
స్వార్థ రాజకీయాలకు కాదు -- ప్రజా రాజకీయాలకు నేను ప్రతినిధిని.
మహిళలకు భరోసా,
యువతకు దిశ,
వృద్ధులకు గౌరవం,
పేదలకు అండ --
ఇదే నా నాయకత్వ నిర్వచనం.
లిలి"గెలిచిన తర్వాత కాదూ
ఇప్పటి నుంచే మీ మధ్యనే ఉంటాను.
మీ బిడ్డగా, అన్నగా, తమ్ముడిగా --
మీ కష్టాల్లో ముందు నిలుస్తాను"లిలి.
ప్రజల నమ్మకమే నా శక్తి.
ప్రజల ఆశీర్వాదమే నా విజయం.
- 7వ వార్డు మార్పు కోరుకుంటే
పోరాట నాయకుడిని గెలిపించండి.

-- మీ శ్రేయోభిలాషి
**పంతాటి రవీందర్**
**సదా మీ సేవలో**

# కోరా, జాన్సన్, ఎ.ఎన్.సి. లలో ఘనంగా వసంతపంచమి వేడుకలు

**(నేటితరం) కరీంనగర్ జనవరి 23**




వసంత పంచమి వేడుకలను కోరా, జాన్సన్,ఎ.ఎన్.సి పాటశాలలో చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్ రెడ్డి, రాంరెడ్డి, సింహాచలం ,హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, విద్యార్థులు, తల్లితండ్రులు ,ఉపాధ్యాయలు కలిసి జ్ఞాన సరస్వతి అమ్మవారికి పూజలు నిర్వహించారు. పాటశాల యాజమాన్యం కొత్తగా వచ్చిన పిల్లలకి పలకలు, పెన్నులు, మిటాయిలు పంచిపెట్టి అక్షరాభ్యాసం చేయించారు . డైరెక్టర్లు హరికృష్ణ , సంతోషరెడ్డి మాట్లాడుతు అమ్మవారి పుట్టినరోజున విద్యార్థులు పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని, పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవతరగతిలోకి అడుగుపెడుతున్నందుకు శుభకాంక్షలు తేలియచేసారు. కార్యక్రమానికి విచ్చేసినా తల్లితండ్రులకి అభినందనలు తెలియచేసి కొత్తగా చేరిన విద్యార్థులకి అమ్మవారి ఆశీస్సులు జ్ఞానం యెల్లవేళలా ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థినీ విద్యార్థులు అమ్మవారి శ్లోకాలు నృత్యాలు ప్రదర్శించారు. విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి దగ్గర కొత్త పుస్తకాలు పెన్నులు పెట్టుకొని అమ్మవారి కృపకి పాత్రులయ్యారు.
10

# వసంత పంచమి పర్వదినాన విద్యార్థులకు విద్యా దీపం వెలిగించిన పిజెఆర్ సేవా కార్యక్రమం

**మోతుక్కులగూడెం ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్కులు, పెన్నులు, స్టేషనరీ, ఫ్రూట్స్ పంపిణీ**
వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మోతుక్కులగూడెం ప్రభుత్వ పాఠశాలలో పొనగంటి రవికుమార్ (పిజెఆర్) ఆధ్వర్యంలో ప్రశంసనీయమైన సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నోట్?బుక్కులు, పెన్నులు, వివిధ రకాల స్టేషనరీ సామగ్రితో పాటు పౌష్టికాహారంగా ఫ్రూట్స్?ను పంపిణీ చేశారు.
విద్యే నిజమైన ఆయుధం -- పిజెఆర్
ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొనగంటి రవికుమార్ (పిజెఆర్) మాట్లాడుతూ,
"విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే నిజమైన ఆయుధం. పేద విద్యార్థులు చదువులో వెనుకబడకూడదనే ఉద్దేశంతో





ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నాం. విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి" అని అన్నారు.
విద్యార్థుల్లో ఉత్సాహం -- తల్లిదండ్రుల హర్షం
పండుగ రోజు పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంతో విద్యార్థుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. అవసరమైన విద్యాసామగ్రి అందడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయగా, తల్లిదండ్రులు కూడా పిజెఆర్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడం సమాజానికి మంచి సందేశమని పలువురు కొనియాడారు.
వసంత పంచమి రోజున అర్థవంతమైన సేవ
విద్య, విజ్ఞానానికి ప్రతీక అయిన వసంత పంచమి రోజున విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేయడం ఎంతో అర్థవంతమని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.
కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు
ఈ సేవా కార్యక్రమంలో
ఆకుల పోశయ్య, పొనగంటి సతీష్, సిరియాల విజయ్, ఆకుల తిరుపతి, కడెం సురేష్, కడెం సతీష్, ఏ.బూసి అజయ్, ఆకుల వంశీ, పంజ రవి, బోనగిరి అరుణ్, బోనగిరి ఉదయ్, పచ్చిమట్ల భాను ప్రసాద్, బోనగిరి సాయిచరణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
సమాజానికి ఆదర్శంగా పిజెఆర్ సేవా మార్గం
పిజెఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు ఆకాంక్షించారు.



## అపార్థం వల్ల ఎదురైన ఇబ్బందులేంటి

“అసభ్యతకు తావులేని మంచి కుటుంబ కథా చిత్రం ‘హలో ఇట్స్ మీ’. యువతీ యువకులు ఒకరినొకరు అపార్థం చేసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనేది ఈ సినిమాలో అందంగా చూపిస్తున్నాం” అన్నారు వరుణ్ సందేశ్. ఆయన హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని కథానాయిక షగ్నశ్రీ వేణున్ స్వయంగా తెరకెక్కిస్తోంది. దర్శన్ మదమంచి మరో హీరో. వీఎస్కే సంజీవ్, వి సందీప్, వి సంకీర్త్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లో టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. “ప్రతి అమ్మాయి, అబ్బాయికి ఈ సినిమా రిలేట్ అవుతుంది. యూత్ అంతా దీనికి కనెక్ట్ అవుతారు” అన్నారు కథానాయిక, దర్శకురాలు షగ్న శ్రీ.



## ఆదర్శ కుటుంబంలో నారా రోహిత్

అగ్ర తార వెంకటేశ్ కథానాయకుడిగా... త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘ఆదర్శ కుటుంబం - హౌస్ నెం.47’. శ్రీనిధిశెట్టి కథానాయిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమాలో మరో కథానాయకుడు నారా రోహిత్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ప్రస్తుతం రోహిత్‌తోపాటు, ఇతర ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. త్రివిక్రమ్ సినిమాల్లో యువ కథానాయకులు కీలక పాత్రల్లో మెరవడం కొత్త కాదు. నారా రోహిత్ ఎలాంటి పాత్రలో సందడి చేస్తారో చూడాలి. ఈ ఏడాది వేసవిలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## ‘హ్యాపీరాజ్’ ఆట

పెళ్లి చేసుకుంటావా అని అమ్మాయి అడగడమే ఆలస్యం... ‘నేనుగనక నిన్ను పెళ్లి చేసుకుంటే ఈ ప్రపంచంలో నేనే హ్యాపీ’ అంటూ ఎగిరి గంతేశాడు హ్యాపీరాజ్. కానీ అసలు ఆట ఆ తర్వాతే మొదలైంది. మరి వీరి పెళ్లి ఎలా జరిగిందో తెలియాలంటే ‘హ్యాపీరాజ్’ చూడాల్సిందే. జీవీ ప్రకాశ్‌కుమార్, శ్రీ గౌరిప్రియ జంటగా తెరకెక్కుతున్న చిత్రమిది. మారియా ఎలాంచెజియన్ దర్శకత్వం వహిస్తున్నారు. జైవర్ధన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు ప్రచార చిత్రాన్ని ప్రముఖ కథానాయకుడు విజయ్ దేవరకొండ గురువారం విడుదల చేశారు.

## చిరంజీవి సినీ ప్రస్థానంలో ఇది మరో విజయం


‘మన శంకరవరప్రసాద్?గారు’ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతున్న సందర్భంగా పవన్ కల్యాణ్‌కి చెందిన ‘పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్’ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఓ ప్రకటనని విడుదల చేసింది. “మెగా బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, అలాగే ‘మన శంకరవరప్రసాద్?గారు’ చిత్ర యూనిట్ మొత్తానికి హృదయపూర్వక శుభాకాంక్షలు. నాలుగు దశాబ్దాలకు పైగా చిరంజీవి ప్రజల హృదయాలకు అత్యంత దగ్గరగా నిలుస్తూ.. అదే తపన, అదే ఉత్సాహంతో తన నటన, హాస్యం, నృత్యాల ద్వారా ప్రేక్షకులను నిరంతరం అలరిస్తున్నారు. ఆయన అద్భుతమైన సినీ ప్రస్థానంలో ఇది మరో గొప్ప విజయవంతమైన చిత్రంగా నిలిచింది”అని పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పేర్కొంది.

# ఈసారి టైటిల్ ప్రకటన నుంచే ఓ విచిత్రమైన ప్రయాణం

“ప్రేక్షకుల చిరునవ్వే నా విజయ రహస్యం. వాళ్లు థియేటర్లకు వచ్చి నవ్వుతున్నంత కాలం అదే నాకు శక్తిని, విజయాన్నిస్తుంటుంది” అన్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. గతేడాది ముగ్గుల పండక్కి ‘సంక్రాంతికి వస్తున్నాం’తో ఘన విజయాన్ని సొంతం చేసుకున్న ఆయన.. ఈ పండక్కి ‘మన శంకరవరప్రసాద్ గారు’ సినిమాతో హిట్ కొట్టారు. చిరంజీవి - వెంకటేశ్ కలిసి నటించిన ఈ చిత్రం ప్రస్తుతం బాక్సాఫీస్ బరిలో మంచి వసూళ్లు రాబడుతోంది. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు అనిల్ రావిపూడి.

“మన శంకరవరప్రసాద్ గారు’ చిత్ర విజయం పట్ల చాలా ఆనందంగా ఉన్నాం. థియేటర్లన్నీ ఫ్యామిలీస్‌తో జాతరలా కనిపిస్తున్నాయి. ఎన్నో ఏళ్ల తర్వాత చిరంజీవిని మళ్లీ ఇలా చూసుకోగలిగామని చాలా మంది ఫ్యాన్స్ నా దగ్గర భావోద్వేగానికి గురయ్యారు. ప్రస్తుతం వసూళ్లు చాలా నిలకడగా ఉన్నాయి. రూ.400కోట్ల వసూళ్లు సాధిస్తుందని అంచనా వేస్తున్నాం. ఈ సినిమా ఫస్ట్ ఫొటోషూట్ టైమ్‌లోనే చిరంజీవి లుక్ చూసి ఆశ్చర్యపోయా. ఆయన ఇంత సన్నబడ్డారు.. చాలా అందంగా ఉన్నారు.. ఇదే లుక్ సినిమా అంతా ఉంటే ప్రేక్షకులు ఫిదా అయిపోతారని అనిపించింది. దానికి తగ్గట్లుగానే స్క్రిప్ట్, టైమింగ్, బాడీ లాంగ్వేజి.. అన్నీ చక్కగా కుదిరాయి”.

“రీమేక్‌లే తగ్గిపోతున్న ఈరోజుల్లో నా సినిమాలు వేరే భాషల్లో రీమేక్ అవుతుండటం సంతోషంగా ఉంది. కాకపోతే ఆ చిత్రాల్ని నన్నే తిరిగి డైరెక్ట్ చేయమంటే అసలు చేయలేను. ఎందుకంటే చెప్పిన కథను మళ్లీ చెప్పాలంటే నాకు ఒకే ఇంట్లో తిరుగుతున్నట్లు అనిపిస్తుంది. కొందరు ‘సంక్రాంతికి వస్తున్నాం’ సీక్వెల్‌ను ఊహిస్తున్నారు. నాకైతే ఇప్పటి వరకు దానిపై ఆలోచనలు లేవు. భవిష్యత్తులో ఏమవుతుందో చెప్పలేను. ఇక నేను తీసేవి ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రాలు కావడం వల్ల వాటిని పాన్ ఇండియా సినిమాల్లా ఒకేసారి నాలుగు భాషల్లో తీయడానికి కుదరదు. ఎందుకంటే ప్రాంతాన్ని బట్టి కామెడీ మారిపోతుంటుంది. ఏ సినిమా బడ్జెట్ పెరగాలన్నా.. తగ్గాలన్నా పగ్గాలు దర్శకుడి చేతుల్లోనే ఉంటాయి. నా నిర్మాత పెట్టే ప్రతి రూపాయికి నేను కాపలా కాస్తుంటా”.



“ఇది నాకు కాస్త క్లిష్టమైన సమయం. ‘సంక్రాంతికి వస్తున్నాం’ లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత నేను చేసిన ఈ సినిమా ఒకెత్తైతే.. రెండు భారీ హిట్ ల తర్వాత చేయబోయే సినిమా అంటే కచ్చితంగా తికమక ఉంటుంది. అది చేయాలా ఇది చేయాలా అనే ఆలోచనలు ఎక్కువైపోతాయి. సరైన నిర్ణయాలు తీసుకోకపోతే దారి తప్పుతాం. అందుకే వారం పది రోజులు విరామమిచ్చా. ఇటీవలే వైజాగ్? పర్యటనలో ఉన్నప్పుడు మంచి కథాలోచన వచ్చింది. ఈసారి సినిమా టైటిల్ ప్రకటన నుంచే ఒక విచిత్రమైన జర్నీ ప్రారంభమవుతుంది. ఇది చూసి చాలా మంది ‘వామ్మో ఇదేంట్రా బాబూ’ అనుకోవచ్చు. ‘హమ్మయ్యా ఇంకో దానితో పండక్కి వస్తున్నాడు రా’ అనుకునేవాళ్లూ ఉంటారు. కచ్చితంగా ఒక మ్యాజిక్ జరగనుంది. దీని టైటిలే విచిత్రంగా ఉంటుంది”.

“ప్రస్తుతం ప్రేక్షకులు వినోదాన్ని కోరుకుంటున్నారు. అందుకే నా తర్వాతి చిత్రం కూడా 200శాతం ఎంటర్‌టైనర్?గానే ఉంటుంది. దానికి ఏదోక ఎమోషన్‌ను జోడించి ఎలాగూ చెప్తాం. ఈ జానర్‌ను ప్రేక్షకులు ఆదరిస్తున్నప్పుడు దాన్ని ఇప్పుడే వదిలేసి ప్రయోగాలు చేయాలని అనుకోవట్లేదు. కాకపోతే తీసిన కథనే మళ్లీ తీయకుండా ఓ కొత్త కోణాన్ని పట్టుకోవాలని ప్రయత్నిస్తుంటా. ‘సంక్రాంతికి వస్తున్నాం’, ‘శంకర వరప్రసాద్..’ రెండూ ఒకేలా కనిపించవు. ఇప్పుడు వీటికి పూర్తి భిన్నంగా కొత్త సినిమా ఉండాలి. నాకు ‘భగవంత్ కేసరి’లా డిఫరెంట్ జానర్ చిత్రం చేయాలని ఉంది. ప్రస్తుతానికి ఒక సర్‌ప్రైజ్ సిద్ధంగా ఉంది. దాన్ని ఇప్పుడే చెప్పలేను”.

“నా తర్వాతి కొత్త సినిమాకి సంబంధించి నటీనటులు ఎవరనేది ఇంకా నిర్ణయించలేదు. స్టోరీ లైన్ మాత్రమే ఫిక్సయ్యా. అందులో ఎవరు చేస్తే బాగుంటుంది ఎవరెవరి డేట్స్ అందుబాటులో ఉంటాయి అనేది చూసుకోవాలి. జూన్, జులై నాటికి సినిమా సెట్స్‌పైకి వెళ్తుంది. నేను పవన్ కల్యాణ్?ని ఇటీవల కాలంలో కలవలేదు. ఆయనతో సినిమా చేయాలని నాకూ ఉత్సాహంగా ఉంది. ప్రస్తుతం ఆయన ఏపీ డిప్యూటీ సీఎంగా చాలా బిజీగా ఉన్నారు. ఒకవేళ మా కాంబినేషన్ కుదిరితే సంతోషమే. ఏం జరుగుతుందో చూద్దాం. ఇప్పటివరకైతే మా కాంబోపై ఎలాంటి ఆలోచనా లేదు”.

## పెద్ది ఐటెం భామ లాక్..
## రామ్ చరణ్‌తో స్టెప్పులేయనున్న స్టార్ బ్యూటీ.. థియేటర్లు దద్దరిల్లాల్సిందే!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరియు దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ ‘పెద్ది’. స్పోర్ట్స్ డ్రామా జానర్‌లో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే ‘పెద్ది’ నుంచి విడుదలైన గ్లింప్స్‌లో రామ్ చరణ్ లుక్, విజువల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే విడుదలైన ‘చికిరి’ సాంగ్ యూట్యూబ్‌లో భారీ వ్యూస్‌తో దూసుకుపోతూ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.

ఈ క్రమంలోనే లేటెస్ట్ గా ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాలో డైరెక్టర్ బుచ్చిబాబు ఓ ఐటెం సాంగ్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఈ పాట కోసం ఇప్పటివరకు పలువురు క్రేజీ హీరోయిన్ల పేర్లు వినిపించాయి. తాజాగా బుచ్చిబాబు ఒక స్టార్ హీరోయిన్‌ను ఫైనల్ చేసినట్టుగా టాక్ వినిపిస్తోంది.

ఈ ఐటెం సాంగ్ కోసం మొదట కాజల్ అగర్వాల్ పేరు వినిపించగా, ఆ తర్వాత ‘పుష్ప’ సినిమాలోని కిసిక్ సాంగ్?తో ప్రేక్షకులను అలరించిన శ్రీలీల పేరు బలంగా ప్రచారంలోకి వచ్చింది. ఆమె దాదాపు ఖరారైందనే ప్రచారం కూడా జరిగింది. అనంతరం సమంత, పూజా హెగ్డే వంటి స్టార్ హీరోయిన్ల పేర్లు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కానీ ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, ఈ ఐటెం సాంగ్ కోసం మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. తెలుగు ప్రేక్షకుల్లో మృణాల్ ఠాకూర్‌కు ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్, ఆమె గ్లామర్‌తో పాటు నటనలో ఉన్న పాపులారిటీ దృష్ట్యా, ‘పెద్ది’లో ఈ స్పెషల్ సాంగ్ ఒక విజువల్ ట్రీట్ గా నిలవనుందని ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

అంతేకాకుండా, ఇప్పటివరకు మృణాల్ ఎలాంటి ఐటెం సాంగ్ చేయకపోవడంతో ఫ్రెష్ ఫీలింగ్ వస్తుందని కూడా ఆలోచిస్తున్నారు. అలాగే, తెలుగు, హిందీ, తమిళ పరిశ్రమల్లో మృణాల్ పేరు ప్రసెంట్ బాగా వినిపిస్తోంది. ఈ క్రమంలో పెద్ది స్పెషల్ సాంగ్ చేస్తుందనే టాక్ బయటికి రావడంతో మరోసారి వైరల్ గా నిలిచింది. త్వరలోనే ‘పెద్ది’ ఐటెం భామపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

ఈ మూవీని దాదాపు రూ.200 కోట్ల బడ్జెట్‌తో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రొడ్యూస్ చేస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రజెంటర్స్ గా వ్యవహరిస్తున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రహమాన్ సంగీతం అందిస్తున్నారు. రత్నవేలు సినిమాటోగ్రాఫర్ గా చేస్తున్నారు. 27 మార్చి 2026న థియేటర్లలో విడుదల కానుంది.

## ట్రైనర్ కే చెమటలు పట్టించిన సమంత..



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు తన నటన, అందంతో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది సమంత రూత్ ప్రభు . కేవలం వెండితెరపై మెరిసే తారగానే కాకుండా.. వ్యక్తిగత జీవితంలో ఎన్నో సమస్యలను అధిగమించి ధైర్యంగా నిలబడింది. అటు సినిమాల కోసం ఎంత కష్టపడుతుందో.. తన శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడానికి అంతకంటే ఎక్కువ శ్రమిస్తుంది సమంత. లేటెస్ట్ గా ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో షేర్ చేసిన తన ఫిట్ నెస్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

తాజాగా ఆమె ఫిట్ నెస్ ట్రైనర్ ఎమ్మీ వైట్ ఒక వింతైన, అత్యంత కష్టతరమైన ఛాలెంజ్‌ను విసిరారు. ఇది సాధారణ పుష్-అప్స్ కాదు. శరీరాన్ని గాలిలో బ్యాలెన్స్ చేస్తూ, ముందుకు వెనక్కు కదులుతూ.. ఒక చేత్తో వ్యతిరేక దిశలో ఉన్న కాలిని తాకాలి. ఈ ప్రక్రియలో శరీరం ఎక్కడా నేలకు తగలకూడదు. చూస్తున్న వారికే కళ్లు తిరిగే ఈ ఫీట్‌ను సమంత చాలా కూల్ గా, అలవోకగా పూర్తి చేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ హల్ చల్ చేస్తుంది. మయోసైటిస్ వంటి వ్యాధితో పోరాడి వచ్చిన వ్యక్తి ఇంతటి కఠినమైన వర్కవుట్స్ చేస్తోందంటే.. ఆమె సంకల్ప బలానికి హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే అంటూ నెటిజన్లు కామెంట్లతో ముంచెత్తుతున్నారు.

### జీవితం విసిరిన సవాళ్లు..

సమంత జీవితం పూల బాట ఏమీ కాదు. కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే నాగచైతన్యతో విడాకులు, ఆ వెంటనే మయోసైటిస్ అనే అరుదైన ఆటో ఇమ్యూన్ వ్యాధి బారిన పడటం ఆమెను కృంగదీశాయి. ఒకానొక దశలో కనీసం వెలుతురును కూడా చూడలేని స్థితి నుంచి, నేడు అంతర్జాతీయ వేదికలపై తన గళాన్ని వినిపించే స్థాయికి ఆమె చేరుకున్నారు. ఆమె కేవలం ఒక నటి మాత్రమే కాదు, ఒక పోరాట యోధురాలు అని నిరూపించుకున్నారు అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో అభినందిస్తున్నారు.

### కొత్త జీవితం..

గత కొంతకాలంగా సమంత వ్యక్తిగత జీవితంపై అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. ముఖ్యంగా బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమెకు ఉన్న సాన్నిహిత్యంపై చర్చ నడిచింది. వీరు గతేడాది డిసెంబర్ 1న కోయంబత్తూరులోని ఈషా యోగా సెంటర్ ‘భూతశుద్ధ’ పద్ధతిలో వివాహం చేసుకున్నారు. తన వ్యక్తిగత నిర్ణయాల పట్ల ఎంతో స్పష్టతతో ఉండే సమంత.. ఇప్పుడు తన జీవితంలోని సెకండ్ ఇన్నింగ్స్‌ను ఎంతో ఉత్సాహంగా గడుపుతున్నారు.

### ‘మా ఇంటి బంగారం’తో నిర్మాతగా..

ప్రస్తుతం సమంత కేవలం నటిగా మాత్రమే పరిమితం కాకుండా, వ్యాపారవేత్తగా, నిర్మాతగా కూడా తన ముద్ర వేస్తున్నారు. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ఆమె నిర్మిస్తున్న లేటెస్ట్ చిత్రం ‘మా ఇంటి బంగారం’. ఈ సినిమాకు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో సమంత ఒక పవర్?ఫుల్ యాక్షన్ రోల్‌లో కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌లో సమంత చేతిలో గన్ పట్టుకుని కనిపిస్తున్న తీరు చూస్తుంటే.. బాక్సాఫీస్ వద్ద మరోసారి సామ్ మ్యాజిక్ రిపీట్ కావడం ఖాయమనిపిస్తోందంటున్నారు అభిమానులు.

# తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకుందాం: ఆంధ్రా పార్టీల పెత్తనం సాగనివ్వం

- చంద్రబాబు, పవన్ కల్యాణ్ లకు ఇక్కడ ఏం పని - టి.యు.డబ్ల్యూ.జె అధ్యక్షుడు అల్లం నారాయణ
- తెలంగాణ స్వభావాన్ని కోల్పోతే మనుగడ కష్టం: మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 23 నేటితరం**

అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను మళ్లీ వెనక్కి పోనివ్వబోమని, మన అస్థిత్వాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి జర్నలిస్టులు సిద్ధంగా ఉండాలని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ (ఖఔజీ) అధ్యక్షుడు అల్లం నారాయణ పిలుపునిచ్చారు. హైదరాబాద్ మనదని, తెలంగాణ మనదని స్పష్టం చేస్తూ.. ఇక్కడ మళ్లీ ఆంధ్రా నాయకుల చక్రాలు తిప్పడం సాగదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ సూరారంలో టిలిప్ హోటల్ హోటల్ లో జరిగిన కుత్బుల్లాపూర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ యూనియన్ కుత్బుల్లాపూర్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ జాయింట్ ఫోర్స్ (ఎజీఖీ) ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రదర్శించాల్సిన సమయం వచ్చిందని అల్లం నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రా పార్టీలకు ఇక్కడ పనేంటి?: చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి నాయకులకు తెలంగాణలో ఏం పని ఉందని ఆయన ప్రశ్నించారు. మనకు మనదైన సినీ ప్రపంచం, సంస్కృతి





ఉన్నాయని, మళ్లీ వచ్చి మాపై రుద్దడమేమిటని మండిపడ్డారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని, ఇక్కడి వనరులపై, సంప్రదాయాలపై ఇతరుల ఆధిపత్యాన్ని సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. ఉమ్మడి రాజధాని ఇంకేం దాచారు..మీ బతుకు మీరు బతకండి..మా బతుకులు మేము బతుకుతాం...మీ కవులు కళాకారులు మీకున్నారు...మా కవులు కళాకారులు మాకున్నారు.

### తెలంగాణ వనరుల దోపిడీపై అప్రమత్తం

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ స్వభావాన్ని కోల్పోతే మన ఉనికికే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో



పార్టీలన్నీ విడిపోయి ఉన్నా, తెలంగాణ కోసం అందరినీ ఏకం చేసిన ఘనత మన ఉద్యమానికి ఉందని గుర్తు చేశారు."తెలంగాణ వనరులను దోచుకున్న వారిని హీరోలుగా పొగడడం, ఎన్టీఆర్ వంటి వారిని ఇక్కడ కీర్తించడం భవిష్యత్తులో పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. దీనిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి." - చంటి క్రాంతి కిరణ్ అన్నారు. తెలంగాణ చైతన్యాన్ని రగిలించేలా, మన కలలను, సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణకుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ, ఐజేయు కమిటీ సభ్యులురంగు వెంకటేష్ గౌడ్, మేడ్చల్ ఇన్చార్జి బొమ్మ అమరేందర్, జిల్లా అధ్యక్షులు కోలా వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మాంకాల, సీనియర్ జర్నలిస్టులు ముక్కెర్ల లాలయ్య, లింగస్వామి, రామకృష్ణారెడ్డి, సురేందర్, కుత్బుల్లాపూర్ గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు, ప్రధానకార్యదర్శిగా మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, కళ్యాణ్, శోభన్, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో - కన్వీనర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రముఖులు

కుత్బుల్లాపూర్: తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజేహెచ్143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్ మాజీ కార్పొరేటర్ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఫోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్ బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బట్ట పాల లకృష్ణ నాయకులు సిద్ధన్నోళ సంజీవరెడ్డి, పండుగ వెంకటేష్ ముదిరాజ్, సాదు యాదవ్ సోమ్మన్నగారి శ్రీధర్ రెడ్డి పర్ష శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొని నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్ష కార్యదర్శులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు















Edited..Printed published and owned by BOMMA PRAVALLIKA and printed at RK PRINTERS HNo .1-7-210/2 Kamla Nagar khapra ECL opposite bus stop HYD 62 Medchal malkhajgiri Telangana and publisher at North Kamla towers flat No 402 North Kamla Nagar near registration office Kapra ECIL Hyderabad Medchal malkajgiri 500062 Telangana editor BOMMA AMARENDER RNI title code: TELTEL.09496..Call 8074671575, email pravallika netha22101988@gmail.com